ప్రజాశక్తి

రేపట్నుంచి సిక్కోలు డ్వాక్రా బజారు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో సిక్కోలు డ్వాక్రా బజారు పేరిట స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించి, అమ్మకానికి ఈనెల ఆరో తేదీ నుంచి ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో గల మున్సిపల్ మైదానంలో నిర్వహించే ఈ బజారులో చేనేత వస్త్రాలు, హస్తకళలు, చేతి వంటల ఆహార పదార్థాలు తదితర ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. అరుదైన, ప్రత్యేకమైన, మార్కెట్‌లో లభించని అనేక ఉత్పత్తులు, చేనేత చీరలు, దుస్తులు, చిత్రాలు, శిల్పాలు, నగలు, బొమ్మలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల కృషిని ప్రోత్సహించడానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.

ఆరోగ్యకర సమాజానికి విద్యార్థి దశే పునాది

- ప్రతి సామాన్యుడూ ఉన్నత చదువులు చదవాలన్నదే లక్ష్యం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - సోంపేట

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి విద్యార్థి దశే అత్యంత కీలకమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. అందుకనుగుణంగా ప్రతి సామాన్యుడికీ ఉన్నత విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం మహత్తరమైన కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండలంలోని బారువ ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. వారితో కలిసి నేలపైనే కూర్చుని విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. మహనీయుల స్ఫూర్తితోనే ప్రభుత్వ పథకాలకు అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టినట్లు వివరించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నత చదువులతో పాటు ఉన్నత కొలువులు సాధించినప్పుడే తల్లిదండ్రుల కలలను సాకారం చేసినట్లుగా భావించాలన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంతో పాటు ఉత్తరాంధ్రకు పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చి వలసల నివారణతో పాటు యువతకు స్థానికంగానే ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు.

నెల రోజుల్లో భూ సమస్యలు పరిష్కరిస్తాం

క్షేత్రస్థాయిలో భూ సమస్యలన్నీ నెల రోజుల్లో పరిష్కరిస్తామని, అందుకోసమే గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పలాసపురంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రీ సర్వేలో సమస్యలు పరిష్కరించేందుకే ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగజేసే విధంగా గత వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. లక్కవరం, పలాసపురం గ్రామాల నుంచి జాతీయ రహదారికి వెళ్లే రహదారులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. అనకాపల్లి నుంచి నరసన్నపేట వరకు వేస్తున్న ఆరు లైన్ల జాతీయ రహదారిని ఇచ్ఛాపురం వరకు పొడిగించేందుకు కేంద్రమంత్రి గడ్కరీతో చర్చిస్తున్నట్లు తెలిపారు. రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం సోంపేటలోని సంస్కార భారతి విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌తో పాటు మాజీ మంత్రి గౌతు శివాజీని స్థానికులు సత్కరించారు. సోంపేట జెడ్‌పిటిసి తడక యశోద, పలాసపురం సర్పంచ్ జోగారావు పంచాయతీ సమస్యలపై కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ జి.వెంకటేష్, కూటమి నాయకులు సూరాడ చంద్రమోహన్, మద్దిల నాగేశ్వరరావు, జి.కె నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న కేంద్ర మంత్రి, విప్, కలెక్టర్, జెసి తదితరులు

'హైబ్రిడ్ మోడల్'తో ఆరోగ్యశ్రీలో అవినీతి

- ఏకంగా రూ.5,800 కోట్లకు స్కెచ్
- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగార్చడమే కాకుండా తాజాగా హైబ్రిడ్ మోడల్ పేరుతో సుమారు రూ.ఆరు వేల కోట్ల భారీ అవినీతికి శ్రీకారం చుట్టిందని మాజీ మంత్రి, వైసిపి నాయకులు సీదిరి అప్పలరాజు ఆరోపించారు. ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పనంగా చెల్లించే ఆ డబ్బంతా తిరిగి నారా లోకేశ్ జేబుల్లోకే చేరబోతోందని ధ్వజమెత్తారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ట్రస్టు మోడల్ కన్నా ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న హైబ్రిడ్ మోడల్‌తో ఏం ఉపయోగాలున్నాయో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాశీబుగ్గ ప్రగతి భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన హైబ్రిడ్ మోడల్ విధానం ప్రకారం రూ.2.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆపై మరో రూ.2.5 లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలందిస్తామని మంత్రి చెప్తున్నారని తెలిపారు. ఇదే జరిగితే కాంక్లియర్ ఇంప్లాటేషన్, బోన్‌మ్యారో సర్జరీ వంటి ఖరీదైన చికిత్సలు పేదవారికి ఉచితంగా అందే పరిస్థితి ఉండదన్నారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు క్లయిమ్‌లు తిరస్కరిస్తే పరిస్థితి ఏమిటటని ప్రశ్నించారు. అత్యవసర వైద్యానికి అప్రూవల్ రావడంలో ఆలస్యమైతే ఎవరు బాధ్యులన్నారు. హైబ్రిడ్ మోడల్‌లో అన్ని ప్రొసీజర్లకు వైద్యం అందుతుందన్న గ్యారంటీ ఉండదని చెప్పారు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అధ్వాన ఆంధ్రాగా తయారైందన్నారు. ఇప్పుడున్న రేట్ల ప్రకారమే ఇంత అదనంగా వెచ్చిస్తుంటే రాబోయే రోజుల్లో రేట్ల పెంపు పేరుతో మరింత దోపిడీకి పాల్పడినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు. ఇదంతా చూస్తుంటే చంద్రబాబు జేబులు నింపుకోవడమే సంపద సృష్టి అనుకోవాలేమోనని ఎద్దేవా చేశారు. ఏ పథకం అమలు చేయకుండానే కేవలం జీతాలు చెల్లించడానికి, పింఛన్లు ఇవ్వడానికి ఏడు నెలల్లో రూ.1.19 లక్షల కోట్ల అప్పు చేయడఅప్పు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు, చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదన్నారు. ఈ అప్పుల దెబ్బకు రాష్ట్రం శ్రీలంక కాదు, సోమాలియా అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో బత్తిన హేమేశ్వరరావు, బమ్మిడి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్

అంధుల ఆరాధ్యుడు బ్రెయిలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

చూపు కోల్పోయినంత మాత్రాన మనోధైర్యం కోల్పోకుండా అంధులు చదువుకునేందుకు వీలుగా లూయిస్ బ్రెయిలీ లిపిని కనుగొన్నారని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యాన డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో బ్రెయిలీ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల పాలిట ఆరాధ్యుడు బ్రెయిలీ అని అన్నారు. బ్రెయిలీ లిపి వల్ల చదువుకునే అవకాశం అంధులకు లభించిందన్నారు. అంగవైకల్యం ఉన్న వారిలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, దీన్ని వెలికితీయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సిపిఒ లక్ష్మీప్రసన్న, బిసి సంక్షేమశాఖ అధికారి అనురాధ, వికలాంగుల శాఖ సహాయ సంచాలకులు కె.కవిత, సెట్విస్ సిఇఒ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

అంధుల కోసం 12 నుంచి 6 చుక్కలకు కుదించి లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ వారి పాలిట ఆరాధ్యుడని వికలాంగుల శాఖ ఎడి కె.కవిత అన్నారు. శనివారం నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న బెహరా మనో వికాస కేంద్రంలో బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగి బి.శ్రీనివాస్ మానసిక వికలాంగులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రెయిలీ 1809 జనవరి 4 పారిస్‌కు సమీపాన హెుకూప్రేహెు గ్రామంలో జన్మించారన్నారు. బ్రెయిలీ తల్లిదండ్రులు చేస్తున్న పనిలో నిమగ్నమై ఉండగా ఆ సమయంలో కత్తితో ఆడుతుండగా కత్తి చివరి భాగం తన కంటికి తగలడం వల్ల చిన్న వయసులోనే చూపును కోల్పోయారన్నారు. చూపు కోల్పోయినా నిరాశ చెందకుండా తోబుట్టువులతో కలసి పాఠశాలకు వెళ్లి చదువును కొనసాగించారన్నారు. అందుల కోసం ప్రత్యేకంగా లిపిని కనుగొన్నారన్నారు. స్పర్శ కోడ్ వ్యవస్థను అభివృద్ధి చేయడం వల్ల అంధులకు ఎంతో మేలు చేకూరిందన్నారు. కార్యక్రమంలో డిపిఆర్‌ఒ సింగ్, విసిఎ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని జగతిలో బివికె పాఠశాలలో బ్రెయిలీ డే వేడుకలను శనివారం నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వికాస తరంగిణి జిల్లా ప్రతినిధి ఈపిరి రమణమూర్తి మాట్లాడుతూ బ్రెయిలీ తాను కనుగొన్న లిపితో అంధ విద్యార్థులకు బంగారు బాటలు వేశారని అన్నారు.. కార్యక్రమంలో బివికె ప్రిన్సిపాల్ పి.రమణమూర్తి, వికాస తరంగిణి ప్రతినిధి బి.వాసుదేవ్, డి.ఢిల్లీరావు, డి.దివ్య, బి.సరస్వతి, ఎం.దివ్య పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక ముత్యాలమ్మపేట భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఇఒ-2 ఎస్.విశ్వనాథ్, మండల ఎఇ సునీల్, ఉపాధ్యాయులు ఉదయ్‌భాస్కర్, నాగమణి, రమేష్, రవి, సత్యనారాయణ, దేవరాజు, గణేష్, రాంబాబు, హెచ్.సోమేష్ పాల్గొన్నారు.

హైబ్రిడ్ విధానంపై ప్రజాభిప్రాయ సేకరణ

ఇపిడిసిఎల్ ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యాన 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను శ్రీకాకుళం సర్కిల్ కార్యాలయం, టెక్కలి, పలాస డివిజన్ కార్యాలయాల్లో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ఇపిడిసిఎల్ ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7, 8, 10 తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7, 8 తేదీల్లో విజయవాడ ఎ- కన్వెన్షన్ సెంటర్ నుంచి 10న కర్నూలు కమిషన్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో ప్రజాభిప్రాయాలను సేకరిస్తారని తెలిపారు. మధ్యాహ్నం రెండు నుంచి 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తారని తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిరోజూ అన్ని డిస్కమ్‌ల టారిఫ్ ఫైలింగ్‌కు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ ధరలపై సందేహాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వినియోగదారులు ఎవరైనా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఎస్ఇ, ఇఇ కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు. ప్రతిరోజూ ముందుగా నమోదు చేసుకున్న వినియోగదారుల అభ్యంతరాలు విన్న తర్వాత విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదు చేసుకోని వినియోగదారుల అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు.

ఆర్‌టిసి బలోపేతమే ధ్యేయం

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్‌టిసి డిపోలో కొత్త బస్సును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పెద్దసంఖ్యలో కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్‌టిసి బలోపేతానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఒక్క కొత్త బస్సునూ ఏర్పాటు చేసుకోలేని పరిస్థితిలో ఉండేదన్నారు. త్వరలోనే మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలందరూ వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లను ఆదాయ వనరుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌టిసి కాంప్లెక్స్‌ను ఎత్తు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కిడ్నీ వ్యాధుల నివారణకు చర్యలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - పలాస

ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇందులో భాగంగా కిడ్నీ వ్యాధి పరిశోధనతో పాటు మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆర్‌డబ్ల్యుఎస్, కిడ్నీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కిడ్నీ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది, డయాలసిస్ ప్రక్రియ, కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు తదితర అంశాలను కిడ్నీ ఆస్పత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో 61 మంది వైద్యులకు గానూ 17 మంది మాత్రమే ఉన్నారని ఆమె తెలిపారు. ఐదు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆస్పత్రికి రక్షణ గోడ, బ్లడ్ బ్యాంకు, క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆరు విభాగాల వైద్యులను నియమించేందుకు నియమించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గత ప్రభుత్వం పేరుకే పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసిందని, ఎటువంటి పరిశోధనలు చేపట్టలేదని విమర్శించారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి సరఫరాపై అధికారులను కలెక్టర్ అడిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక నియోజకవర్గంలో చేపట్టాల్సిన జెజెఎం పనుల టెండర్లు రద్దు చేసిందని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎ.నిషాన్ బాషా తెలిపారు. రూ.230 కోట్లు మంజూరు చేస్తే పనులు పూర్తి చేసి ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించాలి

కాశీబుగ్గ ఆర్అండ్‌బి బంగ్లా వద్ద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆర్‌డిఒ కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు అదేశించారు. ఈ ప్రాంతంలో కార్యాలయం నిర్మాణం చేపట్టడం ద్వారా ఎవరికీ ఇబ్బంది ఉండదన్నారు. కేంద్రీయ విద్యాలయం కోసం స్థల పరిశీలన చేశారు. రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో ఎపిఐఐసికి కేటాయించిన 60.84 ఎకరాల స్థలంలో పనులు ఎందుకు చేపట్టడం లేదని తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తిని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, మున్సిపల్ డిఇ కనకరాజు, ఎఇ కిరణ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ అబ్దుల్ రజాక్, ఎఇలు ప్రసన్నకుమార్, సతీష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, నాయకులు గాలి కృష్ణారావు, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో రైతులకు ప్రయోజనం

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- బూర్జ

గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో రైతులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తోటవాడలో నిర్వహించిన రెవెన్యూ రైతు సదస్సులో పాల్గొన్నారు. రీ సర్వేలో ఎటువంటి తప్పులు జరిగినా, రైతులు పేరు మారినా, భూమి ఎక్కువ, తక్కువ వచ్చిన ఈ సదస్సు ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చునని అన్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు, కొత్తవి దరఖాస్తు చేసుకోవాలన్నా పేర్లు మార్చుకోవాలన్నా ఈ సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడి పించేందుకు వీలుగా అమరావతిని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాం బాబు నాయుడు, సర్పంచ్ ఆనంద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమేష్ కుమార్ కోరారు. మండలంలోని ఎన్.ముకుందపురంలో శనివారం రెవెన్యూ సదస్సుల వినియోగంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రీ సర్వేలో లోపాలు ఉన్న వాటిని ఈ సదస్సుల ద్వారా సరిదిద్దుకోవచ్చని చెప్పారు.

ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎమ్మెల్యే రవికుమార్

భూసేకరణ గుణపాఠాలు నేర్వరా?

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

బాబు వస్తే జాబు వస్తుందని గతంలో ఒక నినాదం ఉండేది. ఇప్పుడు బాబు వస్తే భూమి పోతుందనే భయం రైతుల్లో కనిపిస్తోంది. పోర్టులు, ఎయిర్‌పోర్టు, అణువిద్యుత్కేంద్రాల పేరుతో ఎక్కువగా భూములు తీసుకోవడం బాబు పాలనలోనే ఎక్కువ చూశాం. టిడిపి హయాంలో 2016లో కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం నిర్మాణం పేరుతో రైతుల నుంచి 2079 ఎకరాలను బలవంతంగా సేకరించారు. ఆ తర్వాత 2018లో భావనపాడు పోర్టు కోసం ఐదు వేల ఎకరాలను సేకరించేందుకు అనేక తప్పుడు మార్గాలను అనుసరించడం చూశాం. రైతులకు తెలియకుండానే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెలువరించింది. అప్పట్లో ఆ ప్రాంతంలో తీవ్రస్థాయిలో ప్రజలు, రైతులు ఉద్యమించారు. రైతుల నుంచి భూములు తీసుకునేందుకు ఈ రెండు సందర్భాల్లోనూ టిడిపి ప్రభుత్వం అవలంబించిన అనేక పద్ధతుల్లో పరిహారం పేరుతో ప్రలోభాలకు గురిచేయడం, స్థానికులు, స్థానికేతరుల పేరుతో మధ్య చిచ్చు పెట్టడం వంటి అంశాలు ఉన్నాయి. ప్రజలు ఉద్యమిస్తుంటే, ప్రతిపక్ష పార్టీలే ప్రజలను రెచ్చగొడుతున్నాయంటూ వారి పైకి నెట్టేయడం ఇవి సాధారణంగా కనిపించే అంశాలుగా ఉన్నాయి. మందసలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ప్రజల్లో వ్యతిరేక మొదలవడంతో ప్రభుత్వం అప్పుడే ప్రతిపక్షాలపై దాడి, ప్రజలను ప్రలోభాలను గురిచేసే పని మొదలు పెట్టేసింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇటీవల విలేకరుల సమావేశంలో పరిహారంపై చిలుక పలుకులు వల్లించారు. భూములకు పరిహారం చెల్లించాకే ఎయిర్‌పోర్టు పనులు చేపడతామంటూ చెప్పుకొచ్చారు.

పోర్టులు, ప్రాజెక్టులు చేపట్టే ముందు సాధారణంగా ఇవే మాటలు వినిపిస్తుంటాయి. తాము భూములే ఇవ్వమని రైతులు చెప్తుంటే ఎమ్మెల్యే మరెవరికి పరిహారం ఇచ్చేస్తారో ఎవరికీ అర్థం కావడం లేదు. పచ్చని జీడి, కొబ్బరి, మామిడి చెట్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే తరతరాలుగా బతుకుతున్న రైతులకు భూములు కోల్పోతే వాటిల్లే నష్టం తెలియంది కాదు. ఆ నష్టాన్ని ప్రభుత్వం ఎన్ని రెట్లు పరిహారం చెల్లించి తీర్చగలదు? తమ తాతలు, తండ్రులు తమకు వారసత్వంగా భూములు ఇస్తే, తర్వాతి తరానికి తాము ఇవ్వడానికి ఏం ఉంటుంది? ఈ రకమైన ప్రశ్నలు రైతుల్లో ఉదయిస్తున్నాయి.

భూమినే నమ్ముకున్న రైతులు సహజంగా పరిహారం కోసం భూములను వదులుకోవడానికి అంతగా ఇష్టపడరు. పరిహారం కోసం ఆశపడితే ఎటువంటి దుస్థితి దాపురిస్తుందో రైతులకు మాత్రం తెలియదా? వంశధార నిర్వాసితులు, రైతులు పడిన ఇబ్బందులే ఇందుకు ఉదాహరణ. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం సమస్యలు పరిష్కరించకుండానే ప్రాజెక్టు పనులకే ప్రాధాన్యం ఇచ్చింది. నిర్వాసితుల సంఘం ఆధ్వర్యాన ప్రజలు, రైతులు సాగించిన సమరశీల పోరాటంతో ప్రభుత్వం దిగొచ్చి రూ.420 కోట్లు విడుదల చేసింది. భూసేకరణ చట్టం-2013 అమలు చేయకుండా నాటి చంద్రబాబు ప్రభుత్వం తనకు తోచినట్లుగా పరిహారం చెల్లించింది. అప్పుడెప్పుడో 2016లో ఎకరాకు రూ.1.15 లక్షలు చెల్లించగా, కొత్తగా భూమికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తాను ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు అదనంగా రూ.లక్ష చెల్లించింది.

యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా రూ.ఐదు లక్షలు చెల్లించి చేతులు దులుపుకుంది. ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాల్సి ఉండగా వాటికి రూ.5.50 లక్షలు చెల్లించి వదిలించుకుంది. పరిహారం విషయంలో ఒక్క రూపాయి ఎక్కువైనా పర్వాలేదని, వంశధార ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులను సంతోషంగా సాగనంపుతామని నాడు కార్మికశాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు జెడ్‌పి సమావేశం సాక్షిగా చెప్పారు. ఆ తర్వాత 2016 డిసెంబర్‌లో నిర్వాసితుల ఇళ్లను కూలగొట్టి, పోలీసులతో బెదిరించి దయాదాక్షిణ్యం లేకుండా అవమానకరంగా గ్రామాల నుంచి నెట్టేశారు. ఇప్పటికీ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. భూములు కోల్పోయి రైతులు కూలీలుగా మారారు. ఆ సమయంలో పాతపట్నం ఎమ్మెల్యేగా ఉన్న కలమట వెంకటరమణ తొలుత తీపికబుర్లు చెప్పి తర్వాత పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయడంతో తనవంతు పాత్ర పోషించారు. దాని ఫలితమే నేటికీ ఆయనపై ప్రజాగ్రహం తీవ్ర స్థాయిలోనే ఉంది. 2019లో కలమట వెంకటరమణ ఓటమి, 2024లో టిడిపి టికెట్ రాకపోవడానికి కారణమైంది. టికెట్ల కేటాయింపునకు టిడిపి చేపట్టిన ఐవిఆర్ఎస్ సర్వేలో సైతం ఆయన వద్దంటూ మెజార్టీ ప్రజలు చెప్పారు.

భావనపాడు పోర్టు విషయంలోనూ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చాలా కర్కశంగా వ్యవహరించారు. ప్రజలు వ్యతిరేకించినా ముందుకే వెళ్లారు. గ్రామాల్లో పోలీసు బలగాలను మోహరించి బలవంతంగా ఇళ్లు, పశువుల పాకలకు కొలతలు తీయించారు. పోర్టుకు వ్యతిరేకంగా గొంతు వినిపించే వారిపై బైండోవర్ కేసులు సైతం నమోదు చేశారు. ప్రజలు, రైతులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేశారు. చివరకు సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పరిస్థితి ఏమిటో చూశాం. ఘోర ఓటమిని మూటగట్టుకున్నారు. ప్రాజెక్టులు, పోర్టులకు భూసేకరణ విషయంలో స్థానిక ఎమ్మెల్యేలకు చేదు అనుభవాలు ఎదురవుతున్నా ఎమ్మెల్యే గౌతు శిరీష ఎయిర్‌పోర్టు పాటే వినిపిస్తున్నారు. మూలపేట పోర్టు, అక్కడ ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ క్లస్టర్‌కు వచ్చే ప్రముఖులు, బిజినెట్ ఎగ్జిక్యూటివ్ కోసం నిర్మించే కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందిపోతుందంటూ నమ్మబలుకుతున్నారు. పరిహారం పేరుతో రైతులను ప్రలోభాలకు గురిచేసే పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో మాదిరిగా ప్రజాప్రతినిధులు ఏం చెప్తే అది నమ్మేసే స్థితిలో ప్రజలు లేరని నేతలు గుర్తించాలి. ఏ ఎయిర్‌పోర్టు వెనుక ఎవరి ప్రయోజనం దాగుందో ప్రజలు గమనిస్తున్నారు. ఇక నుంచైనా ప్రజలు, రైతుల అభిప్రాయానికి అనుగుణంగా ఎమ్మెల్యే శిరీష నడుస్తారని ఆశిద్దాం.

జూనియర్ కళాశాలల్లో ‘మధ్యాహ్న భోజనం’ ప్రారంభం

పోలాకి : భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ఆమదాలవలస : భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్, ఆర్‌డిఒ సాయి ప్రత్యూష

పలాస : భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ప్రజాశక్తి- పోలాకి

విద్యా వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని పోలాకి, పిర్యాగ్రహారం, నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని ఒడ్డించారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించారని అన్నారు. సూదూర గ్రామాల నుంచి భోజనాన్ని ఉదయాన్నే వెంట తెచ్చుని ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం.వెంకట అప్పలనాయుడు, భైరి భాస్కరరావు, డోల ప్రసాదరావు, లుకలాపు రాంబాబు, లావేటి కృష్ణ, బి.సింహాద్రి, ఎంపిడిఒ జి.రవికుమార్ పాల్గొన్నారు.

ఆమదాలవలస : నియోజకవర్గంలోని విద్యార్థులు చదువుకునే బాధ్యతను మీరు తీసుకుంటే మీకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జూనియర్ కళాశాలలో చదువుతున్న 580 మంది విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఎమ్మెల్యే రవికుమార్‌తో పాటు శ్రీకాకుళం ఆర్‌డిఒ ఎ.సాయి ప్రత్యూష విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.రాంబాబు, ఎంపిడిఒ రోణంకి వెంకటరావు, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, నూకల రాజు, సనపల ఢిల్లీశ్వరరావు, నాగళ్ల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డిఇఒ తిరుమలచైతన్య, ప్రిన్సిపాల్ నర్సింహమూర్తి, ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఇఒ విలియమ్, ఎంపిడిఒ వసంత్ కుమార్, ఎంఇఒ-2 సత్యం పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని నివగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంకల రమణారావు, ప్రధానోపాధ్యాయులు నిర్మల, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పలాస వ్యవసాయ ఎడి, ఎంఎల్ మండల స్పెషల్ ఆఫీసర్ లింగాల మధుబాబు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా ప్రారంభించారు. కార్యక్రమంలో డిటి రాము, ఎంఇఒ-2 ఎం.పద్మనాభరావు, ప్రిన్సిపాల్ పైడి పద్మావతి, కార్యదర్శి చింతల అప్పారావు పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, తహశీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపిడిఒ చంద్రకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లెక్చరర్లు పాల్గొన్నారు.

నౌపడ : డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం వలన దూర ప్రాంతాల నుంచి వచ్చిన కళాశాల విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం నౌపడ కళాశాలలో మండల టిడిపి నాయకులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జీరు భీమారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, ఎంపిడిఒ పి.జయంత్‌ప్రసాద్, సుగ్గు శాంతిస్వరూపరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, రెడ్డి అప్పన్న, చెన్నాల గోవిందరావు పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, ఎంపిపి మట్ట సుందరమ్మ, తహశీల్దార్ దిలీప్‌చక్రవర్తి, ఎంపిడిఒ లక్ష్మీబాయి, ప్రిన్సిపాల్ వట్టికూళ్ల కిరణ్‌కుమారి, ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దానుపురపు చిన్నారావు, మట్ట పురుషోత్తం, సుందరమ్మ, మెండ దమయంతి, దోని కొండలరావు, రెయ్యి ప్రవీణ్‌చంద్, దల్లి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కవిటి: కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ పేడాడ రాజేశ్వరరావు, హెచ్‌ఎం బి.మల్లేశ్వరరావు, జిఇ. వీరభద్రస్వామి, బెందాళం రమేష్, ఆరంగి మధు, పాండవ చంద్రశేఖర్, ప్రగడ మణిబాబు, హరి బెహరా, పజ్జ రంగారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎస్ఎంసి కమిటీ చైర్మన్ తిప్పన దుర్యోధన ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ గెద్దాడ శివప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు, ఎంఇఒ-2 విశ్వనాథ్ ప్రారంభించారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండి గోవిందపురం జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎస్.మోహనరావు, ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, గోవింద్ పాపారావు, షణ్ముఖరావు, నారాయణ, శాంతారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్, టిడిపి నాయకులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, బోయిన రమేష్, కర్రి అప్పారావు, పూజారి శైలజ, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంచిలి : స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎంపిడిఒ వి.తిరుమలరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ శివరాం ప్రసాద్, ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్, బంగారు కరయ్య, మాదిన రామారావు, ఎం.ఎం.పట్నాయక్, బొద్ద హరిబాబు, మద్దిల కేశవరావు పాల్గొన్నారు.

లావేరు: ప్రభుత్వ కళాశాలల్లో నూతనంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం ఆనందదాయకమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ పి.వెంకటరాజు అన్నారు. లావేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సన్యాసి, తామడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డానియల్, ఇఒపిఆర్‌డి విశ్వేశ్వరరావు, ఎంఇఒ ఎం.మురళీకృష్ణ, వాగ్దేవి, హెచ్‌ఎం జగన్నాథరావు, ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్జ: ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందని, దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణ నాయుడు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, ప్రిన్సిపాల్, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి శివ్వాల తవిటినాయుడు, ఎంపిడిఒ, తహశీల్దార్, ఎంపిటిసి పోలినాయుడు పాల్గొన్నారు.

టెక్కలి : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్‌డిఒ కృష్ణమూర్తి

కవిటి : మాట్లాడుతున్న సర్పంచ్ పూడి లక్ష్మణరావు

శ్రీకాకుళం అర్బన్: విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం కళింగపట్నం కొర్లాం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రణస్థలం: ఇంటర్ విద్యార్థులకు బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండల రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.త్రినాధరావు, కళాశాల అధ్యాపకులు, మండల టిడిపి అధ్యక్షులు లెంక శ్యామలరావు, టిడిపి సీనియర్ నాయకులు డిజిఎం ఆనందరావు, పిసిని జగన్నాథం, దన్నాన సత్తిబాబు, సాయినాథ్, చిరంజీవి, మహేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: కింతలి కళాశాలలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన సత్యనారాయణ, సర్పంచ్ పైడి ప్రసాద్, ఎంపిటిసి హనుమంతురావు, ప్రిన్సిపాల్ సునీత మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించగా, పొందూరు జూనియర్ కళాశాలలో మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావులు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎ.చినరంగ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చిరుద్యోగుల పొట్టకొట్టడం తగదు

బహిరంగ లేఖను విడుదల చేస్తున్న రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

చిరు ఉద్యోగుల పొట్ట కొట్టడం తగదని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం చిన్నపాటి ఉద్యోగాలు చేస్తున్న వారిని ఉద్యోగాల నుంచి తొలగించి వారి పొట్ట కొట్టడం తగదని ఇటువంటి చర్యలను ఎమ్మెల్యే రవికుమార్ విరమించుకోవాలన్నారు. నూతన ఉద్యోగాలను మంజూరు చేయించి కొత్త వారిని వేసుకోవాలని అంతేగాని ఉన్న వారిని తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారిపై వైసిపికి ఓటు వేశారన్న నెపంతో అక్రమంగా ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని, ఇప్పటికే విధుల నుంచి తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకొని మరలా వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కొత్తగా నియోజకవర్గంలో కర్మాగారాలు ఏర్పాటు చేయాలని, సాగుభూమికి నీరు అందించే అవసరమైన ప్రాజెక్టులు కట్టాలని, ఇటువంటి అభివృద్ధి పనులకు వైసిపి తరపున మద్దతు ఇస్తామని తెలిపారు. అకారణంగా చిరు ఉద్యోగులను తొలగిస్తే వారి తరుపున న్యాయపోరాటం చేస్తామని మరలా వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఉద్యోగులను మరలా పునరుద్ధరిస్తామన్నారు. చిరు ఉద్యోగులు, కార్యకర్తలకు ఇబ్బందులను గురిచేస్తే న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి మండల జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి పద్మజ, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఖండాపు గోవిందరావు, దుంపల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎఎంసి అధికారుల తీరు మారలే

సెస్ వసూలు చేసేందుకు ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి రాహుల్

- అవుట్ సోర్సింగ్ ఉద్యోగితోనే సెస్ వసూళ్లు
- కానరాని విజిలెన్స్ టీమ్
- చోద్యం చూస్తున్న మార్కెటింగ్ అధికారులు

ప్రజాశక్తి- లావేరు

ఇంకా ఎచ్చెర్ల ఎఎంసి అధికారుల తీరు మారలేదు. చిలకపాలెంలో జాతీయ రహదారిపై ఉన్న ఎఎంసి చెక్కపోస్టు వద్ద ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, కార్యాలయం వాచ్మెన్‌తోనే వాహనాల నుంచి సెస్ వసూళ్లు చేయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో తీరు మారకపోవడంతో రైతులు, ప్రజలు విస్మయం చెందుతున్నారు. గతేడాది డిసెంబర్ 24న ఎచ్చెర్ల ఎఎంసిలో దోపిడీ అనే శీర్షికతో ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. అయినప్పటికీ ప్రేవేటు వ్యక్తులను తొలగించి ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే సరకు రవాణా వాహనాల నుంచి వసూళ్లు చేయడంతో గత డిసెంబర్ 30న ఆగని అక్రమ వసూళ్ల దందా అనే శీర్షికతో ప్రజాశక్తిలో కథనం వెలువడింది. దీనిపై ముగ్గురు సభ్యులతో విజిలెన్స్ టీం ఏర్పాటు చేసిన రెండు రోజులే ఆ టీం ఉండి తర్వాత నుంచి కానరాలేదు. అనధికారిక, తొలగించిన వ్యక్తులు వసూళ్లు చేయరాదు, రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే నగదు వసూళ్లు చేయాలని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ జిల్లా అధికారులు ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో మార్పురాలేదు. తాజాగా శనివారం ఉదయం 7 గంటల సమయంలో ప్రజాశక్తి విలేకరులు పరిశీలించిగా చిలకపాళెంలోని జాతీయ రహదారిపై ఉన్న ఎఎంసి చెక్కపోస్టు వద్ద ఎఎంసి కార్యాలయానికి చెందిన వాచ్‌మేన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పేడాడ రాహుల్ ఒక్కరే వాహనాల నుంచి సెస్ వసూలు చేస్తున్నారు. మీరు ఎవరు అని ప్రశ్నించగా నేను ఎఎంసి ఉద్యోగిని అని చెప్పి మిగతావారు లేరా అని ప్రశ్నించగా ఇప్పుడు వస్తారని తెలిపారు. ఇక్కడ రెగ్యులర్ ఉద్యోగి ఉండి సెస్ వసూళ్లు చేయాలి. అక్కడ ఏ వ్యక్తి ఉంటే ఆ వ్యక్తి బిల్లుపై సంతకం చేసి ఇవ్వాలి అయితే అలా జరగడం లేదు.

కానరాని రెగ్యులర్ ఉద్యోగులు

సరుకు రవాణా చేసే వాహనాల నుంచి సెస్ వసూళ్లకు రెగ్యులర్ ఉద్యోగి మిగతా సిబ్బందితో కలిసి వసూళ్లు చేయాలి. ఇక్కడ అది తీవ్ర లోపంగా ఉంది.

చోద్యం చూస్తున్న మార్కెటింగ్ అధికారులు

ఎఎంసిలో ఇంత జరుగుతున్నా మార్కెటింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ అనధికారిక వ్యక్తులు ఉద్యోగం నుంచి తొలగించిన వ్యక్తులతో రాత్రి సమయంలో సెస్ వసూళ్లుచేస్తున్నారు. కొంతమంది ఉద్యోగులు వారు డ్యూటీకి రాకుండా వారికి బదులుగా ప్రైవేటు వ్యక్తిలను నియమించుకొని చెక్కపోస్టు వద్ద సెస్ వసూళ్లు చేస్తున్నారని, ఇదంతా సంబంధిత అధికారుల ప్రమేయంతోనే ఇప్పటికీ నడుస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికారిక వ్యక్తులు వసూళ్లపై ఏర్పాటు చేసిన విజిలెన్స్ టీం రెండురోజులే కనిపించారు. తరువాత అక్కడ వారి జాడే మచ్చుకైనా కనబడడం లేదు. ఇలా అయితే 24 గంటల్లో వాహనాల నుంచి సెస్ రూ.7 వేలు వసూలు చేసినట్లు వాచ్‌మేన్ రాహుల్ తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

రెగ్యులర్ ఉద్యోగులే సెస్ వసూలు చేయాలి

ఎఎంసి ఆధ్వర్యంలోని చెక్‌పోస్టు వద్ద రెగ్యులర్ ఉద్యోగులే సరుకుల రవాణా వాహనాల వద్ద సెస్ వసూళ్లు చేయాలని, అలాకాకుండా ఇతరులతో సెస్ వసూళ్లు చేస్తే అటువంటి వారికి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

- బి.రవికిరణ్,
మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకులు, శ్రీకాకుళం

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

గ్రామీణ విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యతను పెంచేందుకు ప్రభుత్వం దృష్టిసారించిందని, ఇందులో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి యు.సాయికుమార్ అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన ప్లేస్ మెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైపుణ్యం గల వారికే ఉద్యోగ అవకాశాలకు లభిస్తున్నాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఎంపిక చేసిన డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నైపుణ్యాన్ని పెంచడానికి అవసరమైన వనరులను సమకుర్చామన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో తరచూ జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకునేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాసరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి బి.సాయిరాం, సమన్వయకర్త పి.దివ్య, ఉన్నతి ఫౌండేషన్ ప్రతినిధి జి.పద్మావతి, కళాశాల కంప్యూటర్ అధ్యాపకులు అశ్విని, రాము పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందజేస్తున్న సాయికుమార్

కొండ ప్రాంతాల్లో జూదం

పట్టించుకోని పోలీసులు

ప్రజాశక్తి- బూర్జ

సామాన్యుడు చిన్న తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించిన పోలీసులు జూదం విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో కొండకోనల్లో, తోటల్లో జూదం గుట్టుచప్పుడుగా జరుగుతుందని తెలుస్తుంది. పాలవలస జంక్షన్ నుంచి లోకొత్తవలస ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో జూదం జోరుగా సాగుతుంది. కొంతమంది బృందం రోజుకొక స్థావరం ఏర్పాటు చేసుకుని దర్జాగా జూదం ఆడుకుంటున్నారు. అడ్డూఅదుపు లేకపోవడంతో జూదరులకు ఇదే పని. ఉదయం నుంచి తోటల్లో తిష్ట వేసి లక్షలాది రూపాయలతో జూదం ఆడుతున్నట్లు సమాచారం. రోజుకు రూ.పది లక్షల వరకు ఈ ఆట ద్వారా చేతులు మారుతున్నట్లు తెలుస్తుంది. పాలకొండకు చెందిన కొందరు వ్యాపారులతో పాటు రియల్‌ఎస్టేట్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. తోట బయట ఇద్దరు వ్యక్తులను కాపలాదారులుగా పెట్టి వారి పని వారు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే జూదం వల్ల భవిష్యత్‌లో ఎటువంటి ప్రమాదం జరుగుతుం దోనన్న చర్చ జరుగుతుంది. లక్షల స్థాయిలో జూదం జరుగుతుండడంతో ఎవరికి ఎటువంటి ముప్పు ఉంటుందో తెలియదని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై ఆమదాలవలస సిఐ పి.వి.వి.కె రాజు దృష్టికి ‘ప్రజాశక్తి’ తీసుకువెళ్ళగా తమ దృష్టిలో కూడా ఈ విషయం ఉందని చెప్పారు. అయితే దీనిపై లోతుగా దర్యాప్తు చేపడతానని అన్నారు. ఎక్కడ జరుగుతుందన్నది కూడా తెలుసుకుంటానని తెలిపారు.

విజేతలకు అభినందనలు


కవిటి : ధ్రువపత్రాలను అందజేస్తున్న ఝాన్సీ

ప్రజాశక్తి- కవిటి

కవిటి క్రీడా మైదానంలో శనివారం నిర్వహించిన గ్రిక్స్ పోటీల్లో విజేతలకు స్థానిక ఎస్‌విజె విద్యా సంస్థలో అభినందించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన డి.సాయియశ్వంత్ డిస్కస్‌త్రో విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, గొనప శివ కాళీ లాంగ్ జంప్ విభాగంలో రజితం కైసం చేసుకున్నాడు. బాలికల జూనియర్ విభాగం టెన్నికాయిట్ విభాగంలో కృతిక - ప్రణీత ద్వితీయ స్థానం సాధించారు. వీరిని సంస్థ మేనేజ్‌మెంట్ బి.ఝాన్సీ, పిఇటి జె.ముకుంద, హెచ్‌ఎం బి.జగ్గారావు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇచ్ఛాపురం : కవిటిలో నిర్వహించిన జోనల్ లెవెల్ గ్రిగ్స్ పోటీలో డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఆల్‌రౌండ్ ఛాపియన్ షిప్ కైవాసం చేసుకుంది. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వెంకటరమణ పాఠశాల చైర్మన్ కె.జానకిరావు విద్యార్థులను అభినందించారు.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి- రణస్థలం

మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పిన్నింటి రజని అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రతిమూడు నెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పంచాయతీలో ప్రజలు ఎందుర్కొంటున్న విద్యుత్, ఉపాధి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సభ్యుల ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. ముందుగా వ్వవసాయాధికారి భాస్కరరావు మాట్లాడుతూ మినుములు, పెసలు, యూరియా రైతులకు సబ్సిడీపై అందిచామన్నారు. తహశీల్దార్ ఎన్.ప్రసాదరావు మాట్లాడుతూ భూముల కరక్షన్, పేర్లు మార్పులు, చేర్పులు చేయడానికి గతంలో రూ.550 రుసుం చెల్లింపు చేస్తేనే జరిగేదని ప్రస్తుతం ఎటువంటి రుసుం చెల్లించకుండా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మండలంలో 28వేల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. మరో పది రేషన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, నేరుగా ఆర్‌డిఒకి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే మత్స్యశాఖ అధికారులు ప్రతి మండల సమావేశానికి హాజారు కావడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు.

వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖ, ఐసిడిఎస్, వెలుగు, విద్యుత్ శాఖ, ఉద్యానవన శాఖ తదితర శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమాచారం సభ్యులకు వివరించారు. ఎటువంటి గందరగోళం లేకుండా సాదాసీదాగానే జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్‌పిటిసి టొంపల సీతారాముడు, వైస్ ఎంపిపిలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కాముడు, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, ఎఒ వి.ధనుంజయరావు, పంచాయతీ అధికారి బి.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు. పలు శాఖల అధికారులు, సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో సభ వెలవెలబోయింది.

మాట్లాడుతున్న ఎంపిపి రజని

యువత పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

శ్రీకాకుళం అర్బన్ : యువత పోటీతత్వాన్ని అలవర్చుకుని ముందడుగు వేయాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలరని అంబేద్కర్ విశ్వవిద్యాలయం విసి డా.రజని అన్నారు. నగరంలోని బొందిలీ పురంలో గల రైజ్ అకాడమీలో విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌పిఎస్ డిగ్రీ, పీజీ కళాశాల వ్యవస్థాపకుడు హనుమంతు పోలినాయుడు, ఆంగ్ల ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, సత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విసి రజని

దుకాణాలు సీజ్

శ్రీకాకుళం అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న దుకాణ సముదాయాల్లో అద్దె ప్రాతిపదికన నిర్వహిస్తున్న పలువురు దుకాణదారులు గత కొన్ని నెలలుగా బకాయిలు చెల్లించడం లేదు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో శనివారం మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది దాడులు జరిపి బకాయి పడ్డ లీజుదారులు ఎస్.లక్ష్మణరావు, ఎస్.రామ రాజ్యం దుకాణాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో రెవెన్యూ అధికారి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయాధికారులు

హుండీ ఆదాయం లెక్కింపు

పాతపట్నం : పాతపట్నంలోని నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ హుండి ఆదాయాన్ని శనివారం లెక్కించామని ఇఒ టి.వాసుదేవరావు తెలిపారు. 78 రోజులకు గాను రూ.6,89,757 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ కార్యాలయం నుంచి జి.వి.బి.ఎస్.రవికుమార్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి టి.వాసుదేవరావు, ఆలయ అర్చకులు రాజేష్, హరీష్, సతీష్, వెంకటేశ్వరస్వామి పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని నగరంపల్లికి చెందిన దుబ్బ చంద్రయ్య (53) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. మృతుడు రోజువారి కూలీ పనులు చేసుకుంటూ మద్యానికి బానిస అయ్యాడు. దీంతో భార్య శ్రీదేవి పలాసలోని పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే మద్యం సేవించవద్దని కుటుంబ సభ్యులు చెప్పడంతో వారికి అడ్డు చెప్తూ శుక్రవారం రాత్రి ఎప్పటిలాగే తన పడక గదిలోకి వెళ్లిపోయాడు. అలాగే తనతో పాటు ఇంట్లోని కుమారుడు తేజేశ్వర్, కొడలు వేరే గదిలో పడుకున్నారు. శనివారం ఉదయం ఎంత సేపు అయినా మృతుని పడకగది తలుపు తెరవకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానికులు సాయంతో తలుపులు తెరిచే సరికి గదిలో ఉన్న ఫ్యాన్‌కు చీరతో చంద్రయ్య మృతదేహం వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామ చేసి పోస్టుమార్టర్ నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎఎస్‌ఐ జిన్నారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి వివాహిత కుమార్తె ధనలక్ష్మి ఉన్నారు.

వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం సంభవించిన రైలు ప్రమాదంలో పాతపట్నం మండలం సీది పంచాయతీ తీమరకు చెందిన ఎందవ రామారావు తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ అమజాన్ కాంపెనీలో ఏజెంట్‌గా పనిచేస్తున్న రామారావు ఆదివారం వారి స్వగ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమానికి విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చాడు. రామారావు తిలారు రైల్వే స్టేషన్‌లో దిగాల్సి ఉండగా ఆదమరిచి స్టేషన్ దాటిపోయాడు. అయితే ఎక్కడ దిగాలో ఆలోచించే తరుణంలో హరిశ్చంద్రపురం రైలు నిలయం వద్ద రైల్వేలైన్ పనులు చేస్తుండగా... ఎక్స్‌ప్రెస్ నెమ్మదిగా వెళ్తుంది. గమనించి ఇదే మంచి తరుణమని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపం వచ్చే సరికి దిగే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో చేయజారి అదుపుతప్పి ట్రైన్ నుంచి జారి పడ్డాడు. ఈ ప్రమాదంలో రామారావు తలకు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే రైల్వే సిబ్బంది 108 సహాయంలో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు.

బంగారం రికవరీ

పలాస : పలాస జిఆర్‌పి పరిధిలో వివిధ రైళ్లలో చోరీలకు పాల్పడిన కోటబొమ్మాళి మండలం చిన్నపరిశ్చంద్రపురానికి చెందిన ఈరగట్టపు రామును అరెస్టు చేశామని విశాఖపట్నం జిఆర్‌పి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.రవికుమార్ తెలిపారు. ఆయన వద్ద నుంచి మూడు తులాల 35 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ మేరకు నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బంగారాన్ని శనివారం విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ జిల్లా కొత్తపాలెంకు చెందిన పంచాది లక్ష్మి గతేడాది నవంబరు 12న గోపాలపట్నం నుంచి టెక్కలి రైలులో వస్తుండగా కోటబొమ్మాళి స్టేషన్ వద్ద నిందితుడు రాము ఆమె మెడలోని 35 గ్రాములు విలువ చేసిన పుస్తెలతాడు లాక్కొని పారిపోయాడన్నారు. పాతపట్నం మండలం కాగువాడకు చెందిన జలుమూరు లక్ష్మి తిలారు రైల్వేస్టేషన్ వద్ద రైలు కోసం నిలిచి ఉండగా, ఆమె మెడలోని 35 గ్రాముల పుస్తెలతాడు వెనుక నుంచి వచ్చిన లాక్కోని గూడ్స్ రైలు ఎక్కి పారిపోయాడని తెలిపారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురానికి చెందిన సనపల భారతి టెక్కలి నుంచి ఆమదాలవలసకు రైలులో తిరుగుప్రయాణం చేస్తుండగా... తిలారు రైల్వే స్టేషన్‌లో రైలు నిలిచే సమయంలో ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించారని అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జిఆర్‌పి పోలీసులు ఆ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రామును పట్టుకున్నట్లు చెప్పారు. కేసును ఛేదించిన రైల్వే కానిస్టేబుళ్లు టి.తులసి, ఎం.సంతోష్‌కుమార్, బి.దేవేంద్రనాద్, శ్రీనివాసరావులను అభినందించారు.

వ్యక్తి అరెస్టు

లావేరు : అత్యాచారానికి పాల్పడిన నిందితుడును పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు వివరాల మేరకు మండలంలోని బొంతుపేటకు చెందిన మండల లక్ష్మణరావు అదే గ్రామానికి చెందిన గడి నారాయణమ్మను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి గతేడాది డిసెంబర్ 26న బొంతుపేటలో మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవంతంగా అత్యాచారం చేసి తీవ్రంగా గాయపర్చి అనంతరం అక్కడ నుంచి పారిపోయాడు. విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో జనవరి 3న లావేరు పోలీసుస్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు మేరకు జెఆర్‌పురం సిఐ ఎం.అవతారం కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు శనివారం నిందితుడిని అరెస్టు చేసి శ్రీకాకుళం కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

గంజాయితో ఇద్దరు అరెస్టు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద వాహనాలను శనివారం తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11.43 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశా గంజాం చీకటి బ్లాక్ నుంచి నుంచి లాలుప్రసాద్, సోను గౌడ్ అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. గంజాయితో పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై, అమ్మకాలపై గట్టి నిఘా పెట్టామని చెప్పారు. కార్యక్రమంలో సిఐ జి.వి.రమణ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పోలాకి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలో పలు గ్రామాలకు రోడ్డు నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు. తలసముద్రం పంచాయతీలో కొల్లివలస నుంచి మబగాం కల్వర్టు వరకు రూ.1.50 కోట్లు, రహిమాన్‌పురం పంచాయతీలో బార్జిపాడు నుంచి రహిమాన్‌పురం వరకు రూ.1.20 కోట్లు, ప్రియాగ్రహరం పంచాయతీలో తెల్లవానిపేట నుంచి కాకినాయిడుపేట వరకు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.రవికుమార్, సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ ఎం.వెంకట అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, టిడిపి నాయకులు భైరి భాస్కరరావు, ఇలపండ ధర్మారావు, పూజారి సోమేశ్వరరావు, కె.రమేసు, ఎం.వైకుంఠరావు, జి.ఎర్రయ్య, కె.రామారావు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న బాలాజీ

ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు

పాతపట్నం : పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి ఎన్.బాలాజీ అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని, డార్మెటరీని, మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.అర్చన, అకడమిక్ టీం సభ్యులు కె.రామ్మూర్తి, కె.నీలాద్రి, జె.యోగేశ్వరరావు, డి.సుదర్శనరావు పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

ప్రయోగాలతో మేధస్సు వికాసం

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థులు తాము చేసే ప్రయోగాలతో మేధస్సు వికసిస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు అన్నారు. జిల్లా ఫోరం నిర్వహించిన మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ ప్రతిభా పరీక్ష శనివారం కవిటి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఒడియా విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపురం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఈ ప్రతిభా పరీక్షలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఫిబ్రవరి 9న శ్రీకాకుళంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రతిభా పోటీల్లో పాల్గొంటారని జీవశాస్త్రం మండల కన్వీనర్ యు.గిరిబాబు తెలిపారు. అనంతరం ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్‌కుమార్ పాడి, మండలంలోని 16 ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10లోగా దాతల పేర్లు నమోదు చేసుకోవాలి

శ్రీకాకుళం అర్బన్: రథసప్తమి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చే దాతలకు ఉచిత పాసులు జారీ చేసేందుకు అనువుగా వారు ముందుగా ఈనెల 10 నాటికి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ఇఒ వై.భద్రాజీ తెలిపారు. అరసవల్లి దేవస్థానంలోనే ఈ నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన దాతలకు డోనర్ పాసుల జారీ చేసేందుకు వీలుగా నమోదు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో విరాళం రసీదుతో పాటు ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు.

రూ.లక్ష విరాళం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన కప్పగంతుల సూర్యనారాయణ మూర్తి, ఆయన భార్య రాచకొండ వెంకట లక్ష్మి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఆలయ ఇఒ వై.భద్రాజీని కలిసి చెక్కును అందజేశారు.

లైఫ్ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేస్తున్న పెన్షనర్లు

పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేసే బాధ్యతను స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు చేపట్టారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న 29 మంది పెన్షనర్లకు శనివారం లైఫ్ సర్టిఫికెట్లును అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, జనరల్ సెక్రటరీ అంకం ధర్మారావు, వైస్ ప్రెసిడెంట్ ఎన్.వి.రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. శాంతారావు, దొంతం పార్వతీశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచంపై కదలలేని స్థితిలో ఉన్న పెన్షనర్లుకు అసోసియేషన్ ద్వారా సహకారాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. ఎవరికైనా అవసరమని భావిస్తే ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసేందుకు సహకారాన్ని అందిస్తామని, ఎన్‌జిఒ హోంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. కదలలేని స్థితిలో ఉంటే ఎన్.వి.రమణ 83412 75557, పి.శాంతారావు 8555919837 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

కేలండర్ ఆవిష్కరణ

టెక్కలి : ప్రభుత్వ కళాశాలల టీచర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన ముద్రించిన కేలండర్‌ను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రజని శనివారం ఆవిష్కరించారు. సంఘ నిర్మాణంలో ఐక్యత అవసరమని అన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఛత్రపతి, కార్యదర్శి ఎస్.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పైడితల్లి, జోన్ కార్యదర్శి ఢిల్లేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ బేపల సతీష్‌కుమార్, పోలినాయుడు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌కు స్పందన

ఎచ్చెర్ల: మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బయాలజీ ఫోరం ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ కె.పున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెరగడానికి ఈ టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీరాములు మట్లాడుతూ విద్యార్థులకు బయాలజీలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, సైన్స్‌పై అనురక్తి ఏర్పడటానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడతాయన్నారు. బిఎస్‌టిఎఫ్ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులకు నియమ నిబంధనలు వివరించారు. చిలకపాలెం బయాలజీ ఉపాధ్యాయులు చావలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు బయోలాజికల్ సైన్సెస్ కెరియర్ పరంగా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, బయాలజీ విద్యార్థులకు మార్కుల స్కోరింగ్‌లో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవరావు పేట విద్యార్థులు మనోజ్, వి.కావ్య, కె.కమల్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొయ్యాం విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో బయాలజీ ఫోరం ఎచ్చెర్ల కన్వీనర్ బాబురావు, ఎన్ ఎన్ ఆచార్యులు, ఉమామహేశ్వరరావు, షేక్ జానీ, ఎం రెహనా బేగం, సాయికృష్ణ, మురళి, కె.వెంకటరమణ, ఎం.సుధారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక బయాలజీ ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో సండే మార్కెట్ సైన్స్ కేలండర్ ఆవిష్కరించారు.

లావేరు : బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

లావేరు: బుడుమూరు ఉన్నత పాఠశాలలో మండలస్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలో ఎనిమిది ఉన్నత పాఠశాలలు, ఎపి మోడల్‌స్కూల్ నుంచి ముగ్గురు చెప్పున విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానం ఎపి మోడల్ పాఠశాల విద్యార్థులు, ద్వితీయ స్థానం బెజ్జిపురం, మురపాక పాఠశాలల విద్యార్థులు సాధించారు. వారికి సర్టిఫికెట్‌లు, మెమోంటోలను హెచ్‌ఎం చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉరిటి శ్రీనివాసరావు, బిఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు పుట్టా ఉదయకుమార్, మండల బాధ్యులు ఎస్.వి.రమణ, చౌదరి శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్, రూబెన్ కుమార్, బొత్స వెంకటరావు, ఆనంద రామారావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నం : స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో శనివారం బయలాజికల్ సైన్స్ ఫారం నిర్వహించిన మండలస్థాయి టాలెంట్ టెస్టుకు స్పందన లభించింది. పెద్దసీది జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.రామ్మూర్తి ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామర్థ్యాలు వెలికితీయడానికి ఈ పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని అన్నారు. నిర్వాహకులు ఎన్.తారకరామారావు, డి.శ్రీనివాసరావు, బి.అప్పలరాజు ఈ పరీక్షలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. రొంపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధనుష్, అభినయ్, స్నేహలత ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి అర్హత సాధించారు. తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.సాయికిషోర్ నాయుడు, హేమంత్ సాయిచరణ్, లోచన ద్వితీయ స్థానం పొందారు. గంగువాడ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన చంద్రమౌళి, జోషిత, చరణ్ తృతీయ స్థానం పొందారు. విజేతలకు ప్రశంసాపత్రం, మెమోంటోలు అందజేశారు.

చెక్కును అందజేస్తున్న కేంద్రమంత్రి

అధైర్య పడొద్దు.. ఆదుకుంటాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అనారోగ్యం ఉందని అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం సింగుపురానికి చెందిన గుండ మోహనరావుకు రూ.3.30 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరోగుల చికిత్సకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు.

విజిలెన్స్ ఒఎస్‌డిగా ప్రభాకర్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

విశ్రాంత అదనపు ఎస్‌పి కింజరాపు ప్రభాకర్‌కు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒఎస్‌డిగా నియమితులైనట్లు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు పోలీసుశాఖలో సేవలందించిన ప్రభాకర్ ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ప్రభుత్వం ప్రభాకర్‌కు ఏడాది కాలపరిమితితో కాంట్రాక్టు ప్రాతిపదికన ఒఎస్‌డిగా నియమించింది. ఆయన ఒఎస్‌డిగా ప్రభాకర్ నియామకంపై టిడిపి నాయకులు అభినందించారు. ప్రభాకరరావు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బాబయ్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోదరుడు.

గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలని సర్పంచ్ వడి సరిత కరుణాకర్ అన్నారు. మండలంలోని డోకులపాడు సర్పంచ్ ఆధ్వర్యాన కాలువలు శుభ్రం చేయించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు.కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ జల్లాలన్నారు. కార్యదర్శి యాదవ రాజు, ఎంపిటిసి భాగ్యలక్ష్మి, ఢిల్లేశ్వరరావు, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు యంపల్ల పాపారావు, భిలాయ్ సంఘం సెక్రటరీ వడ్డి అప్పారావు, వడ్డి ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీలో ఇసిసిఇ దినోత్సవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని గైనేటివీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఇసిసిఇ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోఅర్బన్ ప్రాజక్టు అధికారి శోభారాణి, సూపర్‌వైజరు బి.యోగీశ్వరి పాల్గొని ప్రీస్కూల్ పిల్లల విద్యాబోధనపై మెళకువలను నేర్పించారు. అలాగే తల్లి దండ్రులకు పౌష్టికాహారంపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.కళ్యాని, డి.ఇందువదన, సహాయకులు విజయలక్ష్మి, హసీనా పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్యా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల డిప్లొమో విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం క్రీడాకారులకు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు అభినందించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గతేడాది డిసెంబరు 18, 19 తేదీల్లో నిర్వహించిన పోటీలో ఐతమ్ డిప్లిమో రెండో ఏడాది ఇఇఇ విద్యార్థి బూలోక నాయకత్వంలో కబడ్డీ, మెకానికల్ రెండో ఏడాది విద్యార్థి జి.వినయ్ నేతృత్వంలో బాలుబ్యాట్మెన్ టీమ్‌లో ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. వ్యక్తిగత పోటీల్లో భాగంగా బాలుర 100 మీటర్ల పరుగు పందెంలో రెండో ఏడాది మెకానికల్ విద్యార్థి హర్షవర్ధన్, 200 పరుగు పందెంలో ఇఇఇ ఆఖరి ఏడాది విద్యార్థి టి.గౌతమ్, బాలికల 100 మీటర్ల పరుగు పందెంలో రెండో ఏడాది ఇఇఇ విద్యార్థిని పి.కల్పన, సార్టుట్ బాలికల విభాగంలో ఇఇ ఆఖరి ఏడాది విద్యార్థిని కె.నీలవేణి, 100ఇంటు4 రనింగ్‌లో రెండు, 400ఇంటు4 రనింగ్‌లో రెండు, 200 మీటర్ల రనింగ్‌లో 3వ బహుమతులను ఇఇఇ రెండో ఏడాది విద్యార్థి ఎ.పవన్ కుమారులు గెలుపొందారు. వీరంతా ఈనెల 28, 29, 30 తేదీల్లో విశాఖపట్నం కంచరపాలెం పోలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో డిప్లొమో డిప్యూటీ డైరెక్టర్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు, అధ్యాపకులు బి.మణికంత, పి.సురేష్, బి.శివశ్రీనివాస్, పిడిలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజశ్వరిలు పాల్గొన్నారు.

కిందిస్థాయి సిబ్బంది హాజరైతే ఎలా?

సమావేశంలో సభ్యుల ఆగ్రహం

అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండల సమావేశానికి కిందిస్థాయి సిబ్బంది హాజరైతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని సభ్యులు నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రోణంకి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ హాజరు కాకుండా సివిల్ సప్లయి డిటి రామచంద్రరరావు హాజరైతే రెవెన్యూ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ధాన్యం విక్రయించడానికి సచివాలయంకు వెళ్తే... ప్రస్తుతానికి మాకు ఇచ్చిన లక్ష్యం అయిపోయిందని, మళ్లీ లక్ష్యాలు ఇస్తే వస్తే ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్నారని మాసాహెబ్‌పేట సర్పంచ్ సంపతిరావు హేమసుందరరావు, ధనలక్ష్మి ఎఒ ఎస్.గోవిందరావును నిలదీశారు. వెంటనే కలుగుజేసుకున్న టిడిపి ఎంపిటిసి పట్ట సింహాచలం ప్రస్తుతం మా ప్రభుత్వం అధికారంలో ఉందని, మీరు మాట్లాడడానికి వీలు లేదని చెప్పడంతో సభ్యుల వాగ్వివాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి సమస్యను సద్దుమణిగించారు. అదనపు కొనుగోలు కోసం జాయింట్ కలెక్టర్‌కు నివేదిక ఇచ్చామని ఎఒ తెలిపారు. గత ప్రభుత్వంలో ఇళ్లు మంజూరై నిర్మించకపోవడంతో అవి రద్దయ్యాయని, ఇల్లు కావాల్సిన వారు సంబంధిత సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని గృహనిర్మాణశాఖ ఎఇ బి.నర్సింగరావు తెలిపారు. సంక్రాంతి పండగ వస్తున్న సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు సర్పంచ్‌లు నిర్వహించాలని ఇఒపిఆర్డిఇ జె.ఆనందరావు సభ్యులకు తెలిపారు. దీనిపై సభ్యులు మాట్లాడుతూ కార్యదర్శులు ఏ విషయమూ చెప్పడం లేదని, మీరే కార్యదర్శులకు చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఫణీంద్ర కుమార్, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీలో ఆల్‌రౌండ్ ఛాంపియన్

ప్రజాశక్తి- పలాస

వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల 30, 31న నిర్వహించిన నియోజకవర్గం గ్రిగ్స్ ఆటల పోటీల్లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఆల్‌రౌండ్ ఛాంపియన్ షిప్‌గా నిలిచారు. సీనియర్ బాలికల విభాగంలో ఆర్.నీరజ వంద మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో తృతీయ స్థానం, బి.ప్రియాంక 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 400 మీటర్లరిలే ఆర్.నీరజ, టి.దీక్ష, పి.శ్రావణిపాత్రో, బి.ప్రియాంక తృతీయ స్థానం, టెన్నికాయిట్‌లో ప్రథమ స్థానం జూనియర్ విభాగంలో ఈ ఝాన్సీ 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ, 1500 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం స్థాఇంచారు. టెన్నికాయిట్‌లో ప్రథమ స్థానం సీనియర్ బాలురు విభాగంలో ఖోఖో, టెన్నికాయిట్, వాలీబాల్‌లో ప్రథమ స్థానం, జూనియర్ బాలుర విభాగంలో ఖోఖో, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ

ఎంపికైన క్రీడాకారులు

స్థానం ఎస్.చరణ్‌రెడ్డి 100 మీటర్ల పరుపందెంలో, ప్రథమ లాంగ్ జంప్‌లో తృతీయ, 400 మీటర్ల రిలేలో ప్రథమ స్థానం సాధించి గేమ్స్ విభాగంలో ఛాంపియన్ షిప్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్ సాధించారు. క్రీడాకారులకు వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.దాశరథి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.చిట్టిబాబు, సిబ్బంది కె.మాధవరావు, ఎస్‌ఎంసి ఛైర్మన్ కె.తాతయ్య అభినందనలు తెలియజేశారు.

రైతులకు పురస్కారం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నిమ్మ తొర్లాడకు చెందిన ప్రకృతి వ్యవసాయ సేద్య రైతు నక్క చిరంజీవికి ఉత్తమ ప్రకృతి వ్యవసాయ అభ్యుదయ రైతునేస్తం పురస్కారం వరించింది. శనివారం గుంటూరులో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో ప్రకృతి వ్యవసాయ సేద్యపు రైతు నక్క చిరంజీవికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు చిరంజీవి మాట్లాడుతూ ఈరోజు తనకు చాలా సంతోషంగా ఉందని తాను గడచిన ఎనిమిది సంవత్సరాల నుంచి ప్రకృతి వ్యవసాయ విధానంలోనే పంటలు సాగు చేస్తున్నానని అన్నారు. నేడు తనకు ఇంతటి గుర్తింపు రావడానికి కారణమైన జిల్లా డిపిఎం రేవతికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

సంతబొమ్మాళి: గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ వ్యవసాయ యూనివర్సిటీలో అభ్యుదయ రైతులకు శనివారం ఘనంగా సన్మానం చేశారు. జిల్లా నుంచి తంగి విజయ రమణమూర్తి దంపతులకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజ్ఞాన్ వ్యవసాయ యూనివర్సిటీ ఛైర్మన్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా సేంద్రీయ వ్యవసాయ అధికారులు జిల్లా తరపున తనకు గుర్తించి సన్మానం చేసినందుకు రమణమూర్తి అభినందనలు తెలిపారు.

ఆమదాలవలస : పురస్కారాన్ని అందుకుంటున్న చిరంజీవి

టిడిపి శాశ్వత సభ్యత్వం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మాజీ మున్సిపల్ ఛైర్మన్ అందవరపు వరహ నర్సింహం కుమారులు సంతోష్, ప్రసాద్‌లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడి చేతులమీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వాలను శనివారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు.


సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న ప్రసాద్

హెల్మెట్ తప్పనిసరి


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- పలాస

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి నిండు ప్రాణాలను కాపాడుకోవాలని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ సూచించారు. స్థానిక ఇందిరాచౌక్ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల వరుసగా సంభవించిన ప్రమాదాల్లో ఎక్కువ మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృతి చెందారని అన్నారు. చిన్న నిర్లక్ష్యం వల్ల మీ నిండు ప్రాణం పోవడమే కాకుండా మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇక అటువంటి నిర్లక్ష్యపు అలవాటులు విడనాడి వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

నౌపడ: మాదక ద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని నౌపడ ఎస్ఐ నారాయణస్వామి హెచ్చరించారు. నౌపడ, కూర్మనాథపురం గ్రామాల్లో పలు దుకాణాల్లో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వంటి మాదకద్రవ్యాలపై శనివారం విస్తృతంగా తనిఖీలు చేశారు. వీటిపై శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ బృందాలతో దుకాణాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో నౌపడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న డాగ్ స్క్వాడ్ బృందం

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాసరావు

పోలీస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి- సారవకోట

సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కొత్త వ్యక్తులు రాకపై, అక్రమ గంజాయి, మాదగద్రవ్యాలు, అక్రమ మద్యం అమ్మకాలు, పేకాట, డొక్కు ఆట, అశ్లీల నాటకాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని నరసన్నపేట సిఐ జె.శ్రీనివాసరావు అన్నారు. సారవకోట పోలీస్ స్టేషన్ శనివారం తనిఖీ చేశారు. మండల పరిధిలో చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన వారిపై నిఘ ఉంచాలన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- పొందూరు

టిడిపికి కార్యకర్తలే వెన్నుముకని, కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలం గోరింటలో మండల పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి వరదరాజులను పరామర్శించారు. అలాగే మండల కేంద్రంలో ఇటీవల మాజీ వైస్‌ఎంపిపి కాకర్ల రాజారావు మృతి చెందడంతో ఆయన భార్య, ప్రస్తుత వైస్ ఎంపిపి చల్లమాంభను, కుటుంబసభ్యులను పరామర్శించారు. రవికుమార్ వెంట మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, ఎంపిటిసి-4 ప్రతినిధి బాడాన గిరి, చినరంగ, కె.శ్రీనివాసరావు తదితరులున్నారు.

సన్మానిస్తున్న గ్రామస్తులు

జీడి, కొబ్బరి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన ప్రాంతంలో జీడి, కొబ్బరి పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, జీడి కొబ్బరి రైతులను ఆదుకోవాలని బొడ్డపాడు రైతులు, గ్రామస్తులు కోరారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు శనివారం కలిసి దుశ్శాలువ కప్పి సన్మానించారు. గ్రామానికి తారు, సిసి రోడ్లు నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండలం తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు, బొడ్డు దుష్యంత్, మురుపింటి కుమార్ రాజ్, తామాడ అప్పారావు, మురుపింటి ఖగేష్, గర్తం తులసీరావు, పత్తిరి తాతారావు, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ తిరుమల చైతన్య

చాకిపల్లి పాఠశాల తనిఖీ

టెక్కలి రూరల్ : మండలంలోని చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ బి.తిరుమల చైతన్య శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో, విద్యార్థులతో మాట్లాడిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈయన వెంట డిప్యూటీ డిఇఒ విలియమ్స్, ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ, ఉపాధ్యాయులు దాలయ్య, జగదీష్, పిఇటి బాడాన నారాయణరావు ఉన్నారు

ఆహ్వానపత్రికను అందజేస్తున్న శివకుమార్

తెలుగు మహాసభలకు రావాలి

సోంపేట: మార్చి 9న ఛత్తీస్‌ఘడ్ జిల్లా రాయపూర్‌లో నిర్వహించనున్న తెలుగు మహాసభలకు రావాలని ఆహ్వాన కమిటీ జిల్లా ప్రతినిధి పొట్టి శివకుమార్ కోరారు. ఈ మేరకు బారువలో సంఘం తరపున కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు శనివారం ఆహ్వానం పత్రికను అందజేశారు. విభజిత మధ్యప్రదేశ్, చతీష్‌ఘడ్ ప్రాంతంలో రైల్వే, బిఎస్‌పిలో అధిక సంఖ్యలో తెలుగువారు ఉన్నారని అన్నారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారని తెలిపారు. విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు నెల్లూరు, ఒంగోలు వారు కూడా ఉన్నారని చెప్పారు. దీనిపై కేంద్రమంత్రి స్పందించి హాజరవుతానని భరోసా ఇచ్చారు.

మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

అవగాహన కల్పిస్తున్న సిఐ విజయకుమార్

టెక్కలి రూరల్ : మాదకద్రవ్యాలు యువత బానిసకావద్దని టెక్కలి అర్బన్ సిఐ అంబటి విజయ కూమార్ అన్నారు. మండలంలోని గోపీనాథ్‌పురం షిర్డీ సాయి ఐటిఐలో విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి తాగటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కొనుగోలు, అమ్మకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. ఈయనతో పాటు ఐటిఐ ప్రిన్సిపాల్ సత్తారు మన్మథరావు ఉన్నారు.

టెక్కలి : యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరానికి ఉండాలని ఎస్ఐ రాము కోరారు. మండలంలోని ముఖలింగాపురం పంచాయతీ జీడిపేటలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి

కామ్రేడ్...

చౌదరి పురుషోత్తం నాయుడు ఉద్యోగవిరమణ

ప్రత్యేక అనుబంధం

Advt. Feature

ఆదివారం 05-01-2025 | శ్రీకాకుళం జిల్లా | 8 పేజీలు

- వారి కష్టాల్లో వెన్నంటి నిలిచిన నాయకులు
- ఎన్నో ఉద్యమాలకు రథసారథి
- హక్కుల సాధనలో అనేక విజయాలు
- నేడు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ

కథనం 2లో...

పురుషోత్తముడు... ఉద్యోగుల ఆత్మబంధువు

చౌదరి పురుషోత్తం నాయుడు... ఉద్యోగులకు పరిచయం అవసరం లేని పేరు. ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకే కాదు... సాధారణ ప్రజలకు సైతం ఆ పేరు సుపరిచితమే. పలు ప్రభుత్వ శాఖలు, వాటి సంఘాలు ఎన్నో ఉండగా ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకునిగా ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంది. ఎన్‌జిఒ అసోసియేషన్ అంటే పురుషోత్తం నాయుడు అనేంతగా జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఆయన ఆ పేరు తెచ్చుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు అందించిన సేవలపై 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం.

ఉద్యోగుల ఆత్మబంధువు

చౌదరి పురుషోత్తం నాయుడు... ఉద్యోగులకు పరిచయం అవసరం లేని పేరు. ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకే కాదు... సాధారణ ప్రజలకు సైతం ఆ పేరు సుపరిచితమే. పలు ప్రభుత్వ శాఖలు, వాటి సంఘాలు ఎన్నో ఉండగా ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకునిగా ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంది. ఎన్‌జిఒ అసోసియేషన్ అంటే పురుషోత్తం నాయుడు అనేంతగా జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఆయన ఆ పేరు తెచ్చుకున్నారు. ఉద్యోగులకు ఏ కష్టమొచ్చినా నేనున్నాంటూ వెన్నంటి నిలవడం, వారి హక్కుల సాధనకు నిరంతరం పనిచేయడం వల్లే ఆయనకు ఆ కీర్తి దక్కిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వాణిజ్య పన్నుల శాఖలో గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు అందించిన సేవలపై 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉద్యమ వారసత్వం ఊరకనే పోదు... కొందరు వ్యక్తుల జీవితాలపై వాటి ప్రభావం చూపుతుందనడానికి పురుషోత్తం నాయుడు ఒక తార్కాణం. సిపిఎం సీనియర్ నేత చౌదరి తేజేశ్వరరావు, సంపూర్ణమ్మలు నిబద్ధత గల కమ్యూనిస్టు నేతలుగా పేరొందారు. కార్మికులు, కష్టజీవుల హక్కుల కోసం తన తల్లిదండ్రులు పోరాడితే, అదే వారసత్వంతో ఉద్యోగుల హక్కుల కోసం పురుషోత్తం నాయుడు పోరు సాగించారు. ఆ క్రమంలో ఎన్నో విజయాలను సాధించారు. ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పించారు. హక్కుల సాధనలో అనేక విజయాలు సాధించారు. తన మాతృశాఖ వాణిజ్య పనులశాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం తపించారు. వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న సుమారు 800 మంది జిఎస్‌టిఒలకు గజిటెడ్ హోదా సాధించి కొన్ని దశాబ్దాలుగా ఉన్న సమస్యకు పరిష్కరం చూపారు. వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి క్షేత్ర స్థాయిలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. కారుణ్య నియామకాల్లో చోటు చేసుకున్న తీవ్ర జాప్యాన్ని నివారించి మరణించిన ఉద్యోగి కుటుంబాలకు అనేక ప్రభుత్వశాఖల్లో ఉద్యోగాలు ఇప్పించగలిగారు. కేన్సర్ బాధితులకు ఇహెచ్‌ఎస్ సాయం అందని సమయంలో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించారు.

రాష్ట్ర మహాసభల నిర్వహణ ఓ కలికితురాయి

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ 19వ రాష్ట్ర మహాసభలను ఆయన సారథ్యంలోనే జిల్లాలో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో జరిగాయి. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో 2016లో ఫిబ్రవరి 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించడంలో ఆయన కీలకపాత్ర వహించారు.

మహాసభలకు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని ఇప్పటికీ ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. అదే వేదికపై శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉన్న ఉద్యోగులకు 20 శాతం అద్దె భత్యం చెల్లింపునకు సంబంధించి కీలక ప్రకటన చేయించగలగడంలో ఆయన చూపిన చొరవ చూపారు. దీంతో పాటు చైల్డ్ కేర్ అరవై రోజులు పాటు ఇచ్చే విధంగా ప్రకటన చేయించి ఉద్యోగుల మన్ననలను పొందారు.

కుటుంబ నేపథ్యం

1986లో వాణిజ్య పన్నులశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా జీవితాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగి కాశీబుగ్గ సర్కిల్ జిఎస్‌టి అధికారిగా గతేడాది 31 ఉద్యోగ విరమణ చేశారు. ఆయన తండ్రి చౌదరి తేజేశ్వరరావు, తల్లి చౌదరి సంపూర్ణమ్మ. పురుషోత్తం నాయుడు భార్య అరుణ గృహిణి. కుమారులు సతీష్, శరీన్, సందీప్‌లు పలురంగాల్లో స్థిరపడ్డారు. మాజీ ఎమ్మెల్యే చౌదరి సత్యనారాయణ మునిమనవునిగా గుర్తింపు ఉంది.

ఉద్యోగుల కోసం త్యాగం

జిఎస్‌టిఒగా గజిటెడ్ హోదా ఉంటే ఎన్‌జిఒ సంఘం నాయకత్వంలో కొనసాగే అవకాశం ఉందు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాడలేననే ఒకే ఒక్క కారణంతో హోదాను వదులుకున్నారు. అదే క్రమంలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోకి వచ్చే జోన్-1 ఉద్యోగులకు గొప్ప ప్రయోజనం చేకూరేలా వందల మందికి ఉద్యోగోన్నతులు వచ్చేలా చేయడంలో విశేష కృషి చేశారు.

తాలుకా ప్రెసిండెంట్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకు

హక్కుల సాధనలో నిబద్ధత, సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఫలితంగా ఆయన్ను అనేక పదవులు వరించాయి. ఆమదాలవలసలో 1990 సంవత్సరంలో యూనియన్ కార్యక్రమాల్లో ఆయన భాగస్వామ్యమయ్యారు. ఆమదాలవలస తాలుకా యూనియన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యారు. 2003 నుంచి ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాలుగు పర్యాయాలు, అసోసియేట్ అధ్యక్షులుగా నాలుగు సార్లు పనిచేశారు. 2024 మార్చి నుంచి డిసెంబరు వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉద్యోగుల హక్కుల కోసం అలుపెరగని పోరు సాగించారు.

ఉద్యోగుల సంక్షేమం కోసం తపన

ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ భవనంపైన నిర్మించిన గదుల ద్వారా అద్దెల రూపంలో సమకూరిన నిధులను ఆపదలో ఉన్న ఉద్యోగులకు సంఘం ద్వారా సాయమందించడంలో అయన చొరవ చూపుతున్నారు. అదేవిధంగా వాణిజ్య పన్నులశాఖ అతిథి గృహం మొదటి అంతస్తును ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయానికి అద్దెకి ఇచ్చి వాటి ద్వారా వచ్చిన డబ్బులనూ సంబంధిత ఉద్యోగులు ప్రయోజనార్థం వినియోగించడంలో తనవంతు కృషి చేస్తున్నారు.

శ్రీకాకుళంలో నేడు అభినందన సభ

వాణిజ్య పన్నులశాఖలో గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తముడును ఎపి నాన్ గజిటెడ్, గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేసింది. శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల బృందావనం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు సన్మాన సభ నిర్వహించనుంది. సభకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు రాష్ట్ర ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి శివారెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరు కానున్నారు.



ఉద్యోగం.. ఉద్యమం రెండు కళ్లు

- శ్రీకాకుళం నగర ఉద్యోగులకు 21శాతం హెచ్‌ఆర్‌ఎ సాధన
- కమర్షియల్ టాక్స్ జోన్-1 ఉద్యోగోన్నతుల సమస్యకు పరిష్కారం
- ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తంనాయుడు


పురుషోత్తంనాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

'వాణిజ్య పన్నులశాఖలో ఉద్యోగం, ఉద్యోగుల సంఘానికి సుదీర్ఘ కాలం నాయకత్వం రెండు బాధ్యతలు రెండు కళ్లుగా భావించాను. రెండింటికీ న్యాయం చేయగలిగాను. రెండింటిలోను ఎన్నో విజయాలు సాధించగలిగాం. అందరి సమిష్టి కృషి ఫలితంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించగలిగాం. జిల్లా నుంచి సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ ఉద్యమంలో పని చేసేందుకు అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉంది' అని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖ అధికారి చౌదరి పురుషోత్తం నాయుడు అన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఉద్యోగుల కష్ట, నష్టాల్లో నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించగలిగాను. ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం. అయితే ఉద్యోగిగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం. అందులోను నాయకత్వ బాధ్యతల్లో ఉన్న వారిపై ఉద్యోగుల్లో నమ్మకం పెంచుకోవాలి. వ్యక్తిగత జీవితం ఉద్యమాలకు ఏనాడూ అడ్డం కాకుండా అనునిత్యం ఉద్యోగులందరి సమస్యలు తనవిగా భావించి వారికి అందుబాటులో ఉండడం ఎంతో ముఖ్యం. సమిష్టిగా పని చేసినపుడు ఇది సాధ్యమౌతుంది. ఎంతోమంది సహచరులతో కలిసి చేసిన ప్రయాణంలో ఎంతో నేర్చుకోగలిగాను. ఫలితంగా అందరి సమస్యలను పరిష్కరించుకోగలిగాం. ఉద్యోగ విరమణతో తన ప్రయాణం ఆగిపోదు. గడచిన 12 ఏళ్లుగా పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి చేసిన ప్రయాణాన్ని కొనసాగిస్తాను. తన కుటుంబం రాజకీయంగా ప్రజాస్వామ్య యుతంగా ఉంటుంది. ఎవరు మనసుకు నచ్చిన రీతిలో వారు తమ ప్రయాణాన్ని సాగించుకునే వీలుంటుంది. భవిష్యత్‌లో రాజకీయాల్లోకి రావాలన్న ఆలోచన వచ్చిన నాడు తన సన్నిహితులు, సహచరులతో చర్చించి తుది నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు.

? ప్రభుత్వ ఉద్యోగిగా ప్రయాణం ఎలా సాగింది?

రాష్ట్రప్రభుత్వం 1986 డిశంబరు 18న ఎపిపిఎస్‌సి ద్వారా వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంటుగా నియమించింది. ఉద్యోగంలో చేరిన తొలి నాళ్లలో ఉన్నతాధికారులు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నెరవేర్చడం. వారి మెప్పు పొందేలా పని చేయడమే లక్ష్యంగా ఉండేంది. ప్రభుత్వ ఉద్యోగంలో చేరినా కుటుంబ రాజకీయ నేపథ్యం ఉన్నత విలువల్ని నేర్పింది. ఆ విలువలకు ఎక్కడా లోటురానీయకుండా ఉద్యోగిగా ప్రజలకు సేవలందించాలన్నదే లక్ష్యం. ఆదిశగా పని చేస్తుండగానే 1991లో ఆమదాలవలస యూనిట్‌కు ఎపిఎన్‌జిఒ అధ్యక్షునిగా తొలిసారి సంఘ బాధ్యతలు చేపట్టాను. ఉద్యోగంలో సీనియర్ అసిస్టెంటుగా పదోన్నతి లభించింది. ఆతర్వాత జిల్లాలో పలు స్టేషన్లలో ఉద్యోగంలో కొనసాగుతూ సంఘ బాధ్యతల్లో కొనసాగి జిల్లా బాధ్యతలు చేపట్టాను.

? ఎపి ఎన్‌జిఒ సంఘానికి ఏ బాధ్యతల్లో పనిచేశారు ?

రెవిన్యూ ఉద్యోగులు అప్పట్లో ఎపిఎన్‌జిఒ సంఘ బాధ్యతల్లో కీలకంగా వ్యవహరించే వారు. ఆదశలో జిల్లాలో అన్ని సంఘాలు ఒకే గొడుగు కింద పని చేసేవి. ఏప్రభుత్వ శాఖలో సమస్య ఎదురైనా ఎపి ఎన్‌జిఒ సంఘం ఆ సమస్యకు పరిష్కారం చూపేవరకు పోరాడాల్సిన పరిస్థితి. ఉద్యోగులకు ఎక్కడ ఏచిన్న సమస్య ఎదురైనా వారితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుకోవడం అలవాటైంది. ఉద్యమ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా ఉద్యోగిగా తన బాధ్యతలను ఏనాడూ విస్మరించలేదు. ఆ దశలోనే జిల్లా బాధ్యతలు చేపట్టాను. సంఘాన్ని బలోపేతం చేసేందుకు యువత భాగస్వాములై తనతో కలిసి ప్రయాణిస్తూ పూర్తి సహకారాన్ని అందించారు. ఈదశలోనే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా 2003లో తొలిసారి ఎన్నికయ్యాను. నాలుగుసార్లు ఉపాధ్యక్షునిగా, నాలుగుసార్లు సహాధ్యక్షునిగా, గత ఏడాది మార్చిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉద్యోగులు ఎన్నుకున్నారు.

? వాణిజ్య పన్నుల శాఖలో ఎలాంటి బాధ్యతల్లో కొనసాగారు?

వాణిజ్య పన్నులశాఖ ఉత్తరాంధ్ర జిల్లాలన్ని కలుపుకుని జోన్-1గా ఉంది. అందులో శ్రీకాకుళం-విజయనగరం జిల్లాలు విజయనగరం డివిజన్‌గా ఉన్నాయి. ఉద్యోగులకు ఎటువంటి సమస్య ఉన్నా ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో పరిష్కరించుకోవాల్సి వచ్చేది. 1999లో కమర్షియల్ టాక్స్ ఉద్యోగుల సంఘానికి విజయనగరం డివిజన్ అధ్యక్షునిగా ఉద్యోగులు ఎన్నుకున్నారు. సుదీర్ఘకాలం పాటు ఈ పదవిలో కొనసాగుతున్న సమయంలో 2018లో కెఆర్ సూర్యనారాయణ ఎపిజిఎ సంఘాన్ని నెలకొల్పి అందులో చేరాలని ఒత్తిడి చేశారు.

అప్పటికే ఉద్యోగులు సీనియారిటీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సమిష్టి కృషి జరగాల్సిన సమయంలో విభేదించి వెళ్లలేక జిఎస్‌టి సంఘాన్ని కొత్తగా నెలకొల్పడం జరిగింది. ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఉద్యోగులు ఎన్నుకున్నారు. రెండు బాధ్యతలను నిర్విఘ్నంగా కొనసాగడం వల్ల జోన్-1లో ఉద్యోగుల సీనియారిటీ సమస్యకు పరిష్కారం చూపగలిగాను.

? ఉద్యోగ సంఘంలో మీ నాయకత్వాన సాధించిన విజయాలు ఏంటి?

ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతరం సమస్యలు ఉంటాయి. వ్యక్తిగత, సామూహిక సమస్యలు పరిష్కరించడానికి ఉద్యోగ సంఘం నాయకత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. అందులో భాగంగా ఎపిఎన్‌జిఒ సంఘం పోరాటాల్లో ముందుండి నాయకత్వం వహిస్తోంది. హక్కులను సాధించుకోవడంలో సంఘం ఎన్నో విజయాలను సాధించింది. వాటిలో సమిష్టి భాగస్వామ్యం ఉంది. ఎపిఎన్‌జిఒ సంఘం 19వ రాష్ట్ర మహాసభలకు శ్రీకాకుళం వేదికగా నభూతో నభవిష్యత్ అన్నరీతిలో నిర్వహించగలిగాం. జిల్లా నాయకత్వాన్ని ఈ వేడుకల్లో ముందుండి నడిపించాను. ఈ మహాసభల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కావడం విశేషం. అప్పటి అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నేతృత్వాన జరిగిన మహాసభల్లో శ్రీకాకుళం నగర పరిధిలో ఉద్యోగులకు 14 నుంచి 20 శాతానికి హెచ్‌ఆర్‌ను పెంచుకో గలిగాం. దీనికి వల్ల ఏడువేల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. అలాగే మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవును సాధించుకోగలిగాం.

? సంఘంలో ఎవరెవరి నాయకత్వాన పనిచేసే అవకాశం దక్కింది?

సంఘంలో రాష్ట్ర బాధ్యతల్లో చేరిన నాటికి పూర్ణ చంద్రరావు అధ్యక్షునిగా ఉన్నారు. ఆయన తర్వాత గోపాలరెడ్డి, సుబ్బారావు, అశోక్‌బాబు, చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసరావు, కెవి శివారెడ్డిలతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. ఉద్యమాల్లో నాయకత్వం ఎల్లప్పుడు ఎంతో సమర్థతతో పని చేసింది. అటువంటి నాయకత్వాలతో సాగిన ప్రయాణం ఎంతో సంతృప్తి నిచ్చింది.

? భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతోంది?

ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగిగా, ఉద్యోగ సంఘ నాయకునిగా రెండు బాధ్యతలను నిర్వర్తించడం జరిగింది. సుదీర్ఘ ఉద్యమ ప్రయాణంలో ఎంతో మంది రాజకీయ వేత్తలతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ గడచిన పన్నెండేళ్లుగా ప్రస్తుత కేంద్రమంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి ప్రయాణం చేయడం సంతృప్తికరమైంది. రానున్న రోజుల్లో ఆయనతోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తాను. కాని ఇప్పట్లో రాజకీయాల్లో చేరే ఆలోచన లేదు. భవిష్యత్‌లో రాజకీయాల్లోకి రావడానికి సహచరులు, సన్నిహితుల సలహాలు, సూచనలు తీసుకొని ముందడుగు వేస్తా.

ఉద్యోగుల వైద్యానికి చేదోడు

- కారుణ్య నియామకాల్లో సహకారం
- వ్యక్తిగత సమస్యలపై తోడ్పాటు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉత్తరాంధ్ర నుంచి మొట్టమొదట సారి ఎన్నికైన ఏకైక వ్యక్తి చౌదరి పురుషోత్తం నాయుడు. ఆయన జిల్లాకు చెందిన వ్యక్తి. గతంలో జిల్లా సంఘానికి అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఆ తర్వాత రాష్ట్ర బాధ్యతల్లో అంచలంచెలుగా ఎదిగిన ఆయన చెరో నాలుగు సార్లు సహాధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలను భుజానికి ఎత్తుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగిగా పని చేస్తున్న ఆయన ఉద్యోగుల సమస్యల పట్ల సుదీర్ఘ కాలంగా అనేక పోరాటాల్లో చురుగ్గా వ్యవహరిస్తూ ఎపి ఎన్‌జిఒ సంఘాన్ని పటిష్ట పరచడానికి ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారు. జిల్లాలోనే కాక రాష్ట్ర బాధ్యతల్లో ఎనిమిది సార్లు వివిధ హోదాల్లో పని చేశారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలతో పాటు ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో పురుషోత్తం నాయుడు కృషి చేస్తున్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులకు రూ.లక్షలాది గా ప్రభుత్వ నిధులతో చికిత్సను అందించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమైనవి. కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వంటి ఖరీదైన శస్త్రచికిత్సలకు కూడా ప్రభుత్వం తరపునుండి నిధులు మంజూరు చేయడంలో ప్రముఖపాత్ర పోషించారు.

కారుణ్య నియామకాల్లో ఎటువంటి పైరవీలకు తావివ్వకుండా, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికప్రయోజనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు ఉన్నతాధికారులపై ఒత్తిడి పెంచి ఉద్యోగాలు ఇప్పించడంలో కీలకంగా వ్యహరించారు. కోవిడ్ సమయంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు సంఘం తరపున ఆయన అండగా నిలిచారు.

జాతీయ సదస్సులో పాల్గొన్న ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకుల బృందం

అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు 'బండి'తో పురుషోత్తంనాయుడు



చౌదరి పురుషోత్తంనాయుడు చిత్రమాలిక

చౌదరి పురుషోత్తంనాయుడు చిత్రమాలిక

చౌదరి.. రోల్ మోడల్

- సంఘాన్ని ఏకతాటిపై తీసుకెళ్తున్న పురుషోత్తంనాయుడు
- ఎదిగినా ఒదిగి ఉండాలనేది ఆయన నేర్పిన పాఠమే
- ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయిరాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

'చౌదరి పురుషోత్తంనాయుడు మాకు రోల్ మోడల్. ఆయనో లెజెండ్. నేను ఉద్యోగంలో చేరకముందు కొన్నేళ్ల క్రితం ఆమదాలవలస నుంచి సంఘ నాయకత్వాన్ని పుణికి పుచ్చుకున్న చౌదరి పురుషోత్తం నాయుడు నూతనంగా ఏర్పడిన ఎపిఎన్‌జిఒ సంఘానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు మోస్తుండడం గర్వంగా ఉంది. సంఘాన్ని ఏకతాటిపై తీసుకెళ్లడంలో ఆయనకు ఆయనే సాటి' అన్నారు ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం. అటు ఉద్యోగులకు, ఇటు సంఘ నాయకులకు మార్గదర్శకాలు ఇవ్వడంలో ఆయన దిట్టని పేర్కొన్నారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖలో గూడ్స్ సర్వీస్ టాక్స్ అధికారిగా పనిచేసిన పురుషోత్తంనాయుడు ఉద్యోగ విరమణ నేపథ్యంలో సాయిరాం ఇంటర్వ్యూ ఇచ్చారు.

సంఘ నాయకులుగా చలామణి అయినా, ముందు ఉద్యోగ కర్తవ్యం నెరవేర్చి ప్రజలకు, అటు తోటి ఉద్యోగులకు అండగా నిలవాలని పురుషోత్తంనాయుడు ఎప్పుడూ సూచిస్తుంటారని, అది ఆయనలో ఉండే గొప్పతనమని తెలిపారు. సంఘం పట్టణ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జిల్లా అధ్యక్షులుగా సేవలందిస్తున్న తనతో పురుషోత్తం నాయుడు సోదర భావంతోనే ఉంటామన్నారు. ఆయన రాష్ట్ర నేతగా ఏ రోజూ హోదాతో చెలామణి కాలేదని, కేవలం సొంత జిల్లా అని కాకుండా మిగిలిన జిల్లాల్లోనూ అదే పంథాన పయనించడం గొప్ప విషయమని చెప్పారు. చౌదరి వారి ఇంటి పేరు అయినా.. ఎన్‌జిఒ నేత పురుషోత్తం నాయుడుగానే అందరికి సుపరిచితులన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని సంఘ కార్యకలాపాలను తానే కాకుండా మిగిలిన బృందమంతా నిర్వహిస్తుంటామని తెలిపారు. దశాబ్దాల తరబడి సంఘ బాధ్యతలు మోయడమంటే ఆషామాషీ కాదన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రోల్ మోడల్ అన్నారు. అధికారులు సైతం చౌదరి పురుషోత్తం నాయుడు మృధుస్వభావిగా గుర్తిస్తారన్నారు. కుటుంబం కంటే ఆయనతో చేసే ప్రయాణం అధికమన్నారు. కేవలం ఇదేదో తాను జిల్లా అధ్యక్షులుగా చెబుతున్న మాటలు కాదన్నారు. ఉద్యోగిగా, జిల్లా వాసిగా పురుషోత్తం నాయుడు సేవలను కీర్తించాలన్నారు. ఎపి రానున్న రోజుల్లో ఆయన అడుగుజాడల్లో పయనించి, సంఘం పరంగా జిల్లాకు గౌరవం దక్కేలా కృషి చేస్తామని సాయిరాం వివరించారు. పురుషోత్తం నాయుడు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభను ఆదివారం నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నాం.

ఎన్‌జిఒ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం

- ఉద్యోగులకు అండగా నిలుస్తున్న చౌదరి
- జిల్లాలో మన్ననలు పొందుతున్న పురుషోత్తం నాయుడు, హనుమంతు సాయిరాం జోడి

ఎన్‌జిఒ పేరు ప్రస్తావనకు వస్తే చౌదరి పురుషోత్తంనాయుడు, హనుమంతు సాయిరాం పేర్లే టక్కున చెబుతారు. అటు రాష్ట్రంలో కూడా పురుషోత్తం నాయుడు పేరు ప్రస్తావన లేకుండా ఎన్‌జిఒ లేదనేది అతిశయోక్తికాదు. అందులో జిల్లాకు వచ్చేసరికి జిల్లా అధ్యక్షులుగా హనుమంతు సాయిరాం బాధ్యతలు నిర్వహిస్తూ తనవంతుగా పురుషోత్తంనాయుడుకు అండగా నిలవడంతో వారిద్దరి కాంబినేషన్‌తో ముందుకు దూసుకువెళ్తున్నారు. ఏ ఉద్యోగికి వేధింపులు, కష్టాలు ఎదురయ్యాయంటే పక్షుల్లా అక్కడ వాలిపోవడం, భరోసానివ్వడం వారి నైజం. సంఘపరంగా, హోదాలో ఇద్దరికి వ్యత్యాసం ఉన్నా ఆ భావన పురుషోత్తం నాయుడు, సాయిరాంలో ఎక్కడా కనిపించదు. ఎవరికి ఎవరూ తీసిపోని విధంగా ప్రయణిస్తున్న వారిద్దరు కూడా పదవుల్లోనూ అంచలంచెలుగా ఎదిగారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పురుషోత్తంనాయుడును సన్మానిస్తున్న ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా నాయకులు

మంచి మనిషిగా, ఉద్యమనేతగా ఉద్యోగుల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి పురుషోత్తం నాయుడు అనడంలో అతిశయోక్తి లేదు. సుదీర్ఘకాలంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన పాటు పడుతున్నారు. వాణిజ్య పన్నుల శాఖ అసోసియేషన్ తరపునే కాకుండా ఎపిఎన్‌జిఒల పక్షాన కూడా ఆయన పోరాటాలు సాగించారు. ఈ క్రమంలో ఉద్యోగుల అభిమానాన్ని ఆయన చూరగొన్నారు. దీంతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఎదిగారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఉద్యమాల ఖిల్లాగా పేరొందిన శ్రీకాకుళం జిల్లా నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడంతో జిల్లా పేరు ప్రతిష్టలను ఆయన మరోసారి ఇనుమడింపజేశారని చెప్పాలి.

శ్రీకాకుళం జిల్లాలో ఎన్‌జిఒ అసోసియేషన్ అంటేనే ఠక్కున చౌదరి పురుషోత్తం నాయుడు, సాయిరాం పేరు గుర్తుకువస్తుంది. జిల్లాలో ఏ ఎన్నికల్లో కూడా వారిద్దరి స్నేహం సంఘం ఐక్యతగా వ్యవహరించేందుకు దోహదపడుతోంది. రాష్ట్ర సంఘ నేతగా భావించి గిరి గీసుకొని ఉండకుండా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు సాయిరాంతో కలిసి చర్చించి సామరస్యంగా పరిష్కరించడానికి కృషి చేయడంతోనే జిల్లాలో ఉద్యోగులంతా వారి నాయకత్వానికి జేజేలు పలుకుతున్నారు. సాయిరాం సైతం ఉద్యోగులకు అండగా నిలవడంలో జిల్లా కార్యవర్గంతో సమాలోచనలు చేసుకుని అటు పురుషోత్తం నాయుడుతో సమన్వయ పరుచుకుని ఎన్‌జిఒ అసోసియేషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఎక్కడ పొరపొచ్చలు లేకుండా వెళ్లడం ఎపిఎన్‌జిఒ సంఘానికే చెల్లింది.

ఎన్‌జిఒలకు చౌదరి పెద్దదిక్కు

ఎపిఎన్‌జిఒ సంఘంలో కీలక బాధ్యతలు తీసుకున్న చౌదరి పురుషోత్తంనాయుడు.. జిల్లాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారు. జిల్లాలో అసోసియేషన్‌ను ఏకతాటిపై నడిపించడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో జిల్లాలో అసోసియేషన్ వారి నేతృత్వంలో పటిష్టంగా ఉంది. జిల్లా అసోసియేషన్ నుంచే చౌదరి రాష్ట్ర స్థాయికి ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, విభజన తర్వాత నవ్యాంధ్రలో కూడా చక్రం తిప్పుతున్నారు. నాలుగు సార్లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, నాలుగు పర్యాయాలు రాష్ట్ర సహాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కించుకున్న ఏకైక నాయకునిగా రికార్డు సృష్టించారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్‌లో గెజిటెడ్ ఆఫీసర్లకి కూడా ఇటీవల స్థానం కల్పించి అసోసియేషన్ కాస్త ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్‌గా ఆవిర్భవించింది. ఈ రాష్ట్ర అసోసియేషన్‌కి పురుషోత్తం నాయుడు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై చరిత్రలో తన కంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు. ఉద్యోగులకు తలలో నాలుకలా ఉండే వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం కావడమే ఇందుకు నిదర్శనం.

ఓర్పు, సహనం ఆభరణాలుగా...

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

తనకంటే పెద్దవారిని గౌరవించడం, చిన్నవారిని ఆదరించడం మనిషి ధర్మం. అయితే ఈ ధర్మాన్ని నాయకత్వ బాధ్యతల్లో ఉన్నవారు ఎంత చక్కగా పాటించగలిగితే అంత ఎక్కువకాలం నాయకులుగా చెలామణి అవుతారు. పురుషోత్తం నాయుడు ఉద్యోగంలో చేరిన రోజుల్లో ఉన్న సీనియర్ ఉద్యోగులను, రిటైర్డ్ ఉద్యోగులను సైతం గౌరవిస్తూ వారి కుటుంబాల సంక్షేమాల విషయంలోనూ ఎంతో జాగ్రత్త వహించే పురుషోత్తం నాయుడు కొత్తగా ఉద్యోగాల్లోకి వచ్చిన వారు, జూనియర్లుగా ఉన్నవారిని సైతం ఆదరిస్తూ ఉంటారు. ఓర్పు, సహనంతో ముందుకు సాగించే ప్రయాణమే పురుషోత్తం నాయుడును ఉత్తమ నాయకుడిగా తీర్చిదిద్దగలిగింది. ఇంతటి పురుషోత్తముడు పదవీ విరమణ అనంతర జీవితం ఏ రంగానికి కేటాయిస్తారో.. ఏ రంగంలో తన సేవలను అందిస్తారని అభిమానులు, ప్రజలు ఆశగా, ఆసక్తిగా చూస్తుండడం విశేషం.

పోరాటాలే శ్వాసగా...

చౌదరి పురుషోత్తం నాయుడు తాతయ్య చౌదరి సత్యన్నారాయణ స్వాతంత్ర్య సమరంలో అవిశ్రాంతంగా పనిచేశారు. ఆ తర్వాత స్వాతంత్ర్య భారతదేశంలో పుష్కరకాలం పాటు శాసనసభ్యునిగా పనిచేశారు. పురుషోత్తం నాయుడి తండ్రి తేజేశ్వరరావు, తల్లి సంపూర్ణమ్మ సక్సల్బరీ ఉద్యమంలో పనిచేసి పేరొందారు. ఇంతటి కుటుంబ నేపథ్యం గల పురుషోత్తమ నాయుడు అదే పంథాను కొనసాగిస్తూ ఉద్యోగుల సమస్యలపై పోరాటాన్ని నిర్వహించారు. ఓవైపు వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘ నేతగా, మరో వైపు రాష్ట్ర ఎన్‌జిఒ నేతగా సేవలు అందించే ఈయన తీరు ఉద్యోగులను మమేకం చేసింది. ఎన్‌జిఒ రాష్ట్ర సహ అధ్యక్షునిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ఈయన ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. నిరంతరం సమస్యలపై స్పందించే గుణం ఈయన సొంతం.

హక్కుల సాధనలో.

పోరాటాల కుటుంబానికి వారసుడైనా, పని విధానంలో తమ జవసత్వం మీదే ఆధారపడి ముందుకు సాగుతుంటారు చౌదరి పురుషోత్తం నాయుడు. ఉద్యోగుల హక్కుల సాధనలో నిరంతరం పనిచేసే నాయకుడిగా అందరి హృదయాల్లో నిలిచిపోయారు. ముత్తాతల కాలంలో జమిందారీ కుటుంబమైనా, తాతల కాలంలో

చట్టసభల సభ్యులున్నా, తండ్రుల హయాంలో అదే కుటుంబంలో ఎందరో ప్రజాప్రతినిధులు ఉన్నా ఉద్యమాల బాట పట్టి రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన నేతలు ఎందరో ఇదే కుటుంబంలో ఉన్నా ఆ వాసనలు కనిపించకుండా అందరిలో ఒకడిగా కలిసిపోయే మనసత్త్వం పురుషోత్తం నాయుడుది. ఐదుసార్లు ఆంధ్రప్రదేశ్ ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడిగా, సుదీర్ఘకాలం వాణిజ్య పన్నుల ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా ఏ బాధ్యతలు నిర్వర్తించినా నాయకుడిగా కంటే సేవకుడిగా ఆయన ఎప్పుడూ కనిపిస్తారు.

ఉద్యమ నేతగా ఎదిగి...

వాణిజ్య పన్నుల శాఖలో 1986లో ఉద్యోగిగా చేరిన చౌదరి పురుషోత్తం నాయుడు అనతికాలంలోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన చొరవ ఉద్యోగ సంఘం నేతగా ఎదిగేందుకు దోహదపడింది. 1990 నుంచి ఉద్యోగ సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ 1999 నాటికి ఉత్తరాంధ్ర స్థాయిలో ఉత్తమ నేతగా తొలిసారిగా ఎపిసిటిఎన్‌జిఒ విజయనగరం డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

కష్టం వస్తే అండగా..

ఉద్యోగులకు బాసటగా నిలుస్తూ అందరి మన్ననలూ అందుకున్న సమర్థ నాయకుడు చౌదరి పురుషోత్తం నాయుడు. ఏ ఉద్యోగికి ఏ కష్టం వచ్చినా అది తనదిగా భావిస్తూ వాటి పరిష్కారానికి చూపిన చొరవ నాలుగు దశాబ్దాలుగా నాయకత్వ బాధ్యతల్లో కొనసాగేలా చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ నాయకత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగులు ఎన్‌జిఒల హక్కుల సాధనలో, ఉద్యోగుల బాధ్యతల నిర్వహణలో అన్నింటిలోనూ పురుషోత్తం నాయుడు విజయవంతంగా పని చేస్తూ వచ్చారు. సుదీర్ఘకాలం జిల్లా నేతగా, రాష్ట్రనేతగా ప్రముఖమైన స్థానంలో ఉన్న వ్యక్తి లక్షలాది మంది ఉద్యోగులు ఉన్న సంఘానికి సారథిగా ఉంటూ ఇటు ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ చాకచక్యంగా సమస్యలు పరిష్కరిస్తూ ఉంటారు. రాష్ట్రానికి శివారున ఉన్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత అయినప్పటికీ 26 జిల్లాల్లోనూ ఉద్యోగుల పక్షాన వినిపించే పేరు పురుషోత్తం నాయుడే.

పోరుబాటలో అజేయుడు.. పురుషోత్తముడు

ఎన్నో ఉద్యమాలకు కేరాఫ్‌గా నిలిచారు.. చౌదరి పురుషోత్తం నాయుడు. ఎన్నో ఉద్యోగ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కరించారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనదైన కృషి చేశారు. వాణిజ్య పన్నులశాఖలో గూడ్స్ సర్వీస్ టాక్స్ అధికారిగా, ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ సుదీర్ఘ కాలం సేవలందించి గతేడాది డిసెంబరు 31వ తేదీన ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భాన వారి ప్రస్థానం.. వారి జీవన శైలి.. వారి నేపథ్యం అన్నీ ఈ ప్రత్యేక కథనంలో...

- ప్రజాశక్తి, శ్రీకాకుళం అర్బన్

ఉద్యోగి సంక్షేమమే ప్రథమ ధ్యేయం

ఉద్యోగి సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా చౌదరి పురుషోత్తం నాయుడు పనిచేస్తూ వచ్చారు. నిర్బంధాలు దాటుకుని, ఉద్యమాలను విజయవంతం చేయడంలో, సఫలీకృతం అవుతున్నారు. ఎన్‌ఎన్‌జిఒ సంఘంతో అనుబంధం ఆమదాలవలసలో ఆరంభమైంది. ఆ రోజు ఆయన తాలుకా అధ్యక్షులుగా ఎన్నికై, సంఘంలో తన ప్రస్థానం ప్రారంభించారు. తరువాత అంచలంచెలుగా ఎదిగారు. ఎనిమిదిసార్లు రాష్ట్ర కార్యవర్గంలో కీలకంగా పనిచేశారు. నాలుగు సార్లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, నాలుగు సార్లు సహాధ్యక్షులుగా ఉన్నారు. ఎపి ఎన్‌జిఒలో మహిళా శాఖ ఏర్పాటుకు కూడా ఆయన చొరవ చూపి ప్రశంసలు అందుకున్నారు. ఇవాళ ఆ కార్యవర్గం పనితీరు కూడా బాగుంది. రాష్ట్ర మహాసభల తరువాత మహిళల ప్రాధాన్యం మరింత పెరిగింది. తాలుకా, జిల్లా, రాష్ట్ర కార్యవర్గాలలో మహిళలకు చోటు ఇచ్చేందుకు చౌదరి పురుషోత్తం నాయుడు చొరవ సత్ఫలితం ఇచ్చింది. మహిళలకు చైల్డ్ కేర్ లీవ్ విషయమై కూడా నాటి ప్రభుత్వం దగ్గర అనుకున్నది సాధించారు. ఇప్పటి ప్రభుత్వం దాన్ని ఫ్యామిలీ కేర్ లీవ్‌గా మార్చింది. జీతం ఇస్తూ.. ఆరు నెలలు కాలం సెలవు తీసుకునే విధంగా వీలు కల్పించింది. త్వరలో ఇందుకు సంబంధించిన జిఒ రానుంది.

మరిన్ని మార్పులకు శ్రీకారం

ఆ రోజు చైల్డ్ కేర్ లీవ్ రెండు నెలలు ఉండేది. 19వ రాష్ట్ర మహాసభల్లో ఇందుకు సంబంధించి ప్రతిపాదన పెట్టి నాటి సిఎం చంద్రబాబుతో ఓకే చేయించారు. నాటి సభలో ఇరవై శాతం హెచ్‌ఆర్‌ఎ తీసుకుని వచ్చి అందరి మన్ననలూ అందుకున్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి ఎపిఎన్‌జిఒ సంఘం తరపున ఆయన చొరవ చూపి సత్ఫలితాలు అందుకుని, మానవతకు నిదర్శనమై నిలుస్తున్నారు. జిల్లాలో ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసే విధంగా సంఘం కృషి చేస్తోంది.

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పురుషోత్తం నాయుడుతో రాష్ట్ర నాయకులు (ఫైల్)

గతంలో సిఎం సహాయనిధి మంజూరు చేయించి ఎన్నో బాధిత కుటుంబాలను ఆదుకున్నారు. హుదూద్, తిత్లీ తుపాన్ల సమయాల్లో ఉద్యోగులంతా శక్తివంచన లేకుండా కృషి చేసి ఆ రోజు మానవతను చాటుకున్నారు. ఎపిఎన్‌జిఒ సంఘం కూడా వీరికి ఎప్పటికప్పుడు అండగా నిలిచి, నాటి విజయాల్లో భాగమైంది. అంతేకాదు ఇవాళ ఉద్యోగుల విధి నిర్వహణలో భాగంగా ఏ ఇబ్బంది వచ్చినా ఎపిఎన్‌జిఒ సంఘం అండగా ఉంటోంది.

మరికొన్ని బాధ్యతలు

ఎపి వాణిజ్య పన్నుల ఉద్యోగుల సంఘం తరపున కూడా పురుషోత్తంనాయుడు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1999 నుంచి వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం విజయనగరం డివిజన్ అధ్యక్షులుగా ఏడు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాణిజ్య పన్నుల శాఖలో కొత్త పోస్టులు క్రియేట్ చేయాలని, ఉద్యోగులపై పని భారం తగ్గించాలని కోరుతూ అనేక సార్లు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. అవసరం అయితే ఉద్యమించేందుకు కూడా వెనుకంజ వేయబోమని తేల్చి చెప్పారు. సత్ఫలితాలు సాధించారు. అంతేకాదు జిఎస్‌టి ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై కొనసాగుతూ ఉన్నారు.

సంక్షోభాలను నిలువరిస్తూ.. నివారిస్తూ..

జిఎస్‌టి వచ్చాక క్షేత్ర స్థాయిలో నెలకొన్న సంక్షోభాలను నిలువరించారు. ఇవన్నీ ఎపి ఎన్‌జిఒ సంఘ సహకారంతోనే పురుషోత్తంనాయుడు సాధించారు. ఆ సంఘం సహకారంతోనూ, తోడ్పాటుతోనూ వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించారు. అనేక సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు అండగా నిలిచి వారి ఒత్తిడిని దూరం చేశారు. జెఎసి తరపున కూడా ఎప్పటికప్పుడు కార్యాచరణను ముమ్మరం చేస్తున్నారు.

2022 ఫిబ్రవరి మూడున విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో నాలుగు జెఎసిల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారీ ఉద్యమం నడిపించారు. ఆ రోజు నిర్వహించిన చలో విజయవాడ ఉద్యమం ఉద్యోగుల చరిత్రలో నిలిచిపోతుంది. ఆ రోజు పోలీసు ఆంక్షలు దాటుకుని ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో చౌదరి పురుషోత్తం నాయుడు కీలకంగా వ్యవహరించారు.

శ్రామిక, కార్మిక ఆశాజ్యోతి

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఎసి తరపున పురుషోత్తంనాయుడు కీలకంగా పనిచేస్తున్నారు. కంట్రిబ్యూటరీ పింఛను విధానం (సిపిఎస్)ను వ్యతిరేకిస్తూ.. 2004 నుంచి ఎపిఎన్‌జిఒ సంఘం తరపున పోరాడుతున్నారు. అయినప్పటికీ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎస్ రద్దు కోసం జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నారు. అయినా సరే! దీనికి ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ (గ్యారెంటీ పెన్షన్ స్కీమ్)ను తీసుకు వచ్చింది. దీనిని కూడా వ్యతిరేకిస్తూ.. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక అత్యున్నత పరిష్కారమని, ప్రభుత్వాలకూ సంబంధిత పాలకులకూ నిర్దేశిస్తూ ఉద్యమిస్తున్నారు. విభజిత ఆంధ్రాకు ప్రత్యేక హోదా కావాలని, సంబంధిత డిమాండ్ సాధనకు వివిధ స్థానిక నాయకత్వాలతో కలిసి కృషి చేశారు. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కోసం కూడా ఉద్యమించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో సంబంధిత ఉద్యమాలకు మద్దతుగా నిలిచి, బాసటగా అందించారు. సంబంధిత కార్యాచరణను అనుసరించి క్షేత్ర స్థాయిలో ఉద్యమించి స్థానిక నాయకత్వాలకు అండగా నిలిచి ముందుకు సాగారు.

మంచి స్నేహితులే ఎల్లవేళలా తోడు

ఆచరణ వాది చౌదరి పురుషోత్తం నాయుడు. కర్తవ్య దీక్షాధారి కూడా. ఉన్నంతలో అందరికీ మేలు చేయడం ఆయనకు మాత్రమే తెలిసిన పని. 'తల్లీ, తండ్రీ ఇవే నేర్పారు, నేను పాటిస్తున్నాను. తాత, ముత్తాతల కాలం నుంచి వచ్చిన మంచి గుణాలే ఇవి. మా తాతయ్య చౌదరి సత్యనారాయణ, మా నాన్న చౌదరి తేజేశ్వరరావు నుంచి నేర్చుకున్న మంచి లక్షణాలే ఇవి' అని అంటారాయన. ఎపిఎన్‌జిఒ సంఘం చొరవతోనే కొత్త పిఆర్‌సి ఏర్పాటయింది. అందుకు పురుషోత్తంనాయుడు కృషి అద్వితీయం. డిఎల క్లియిరెన్స్ లోనూ, పెండింగ్ ఫైళ్ల క్లియిరెన్స్‌లోనూ ఆ రోజూ, ఈ రోజూ చివరివరకూ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, వాటిని విజయవంతం చేసిన నాయకుడు కూడా ఆయనే. ఆయనకు తోడుగా ఎల్లవేళలా నిలిచే మంచి స్నేహితులు హనుమంతు సాయిరాం, ఆర్‌విఎన్ శర్మ, చల్లా శ్రీనివాస్, ఆర్.వేణు గోపాల్ ఇంకా ఇంకొందరు. అందరినీ కలుపుకుని పోయే తత్వానికి తార్కాణం ఆయన జీవితం. అందుకు నిదర్శనం ఆయన నడవడిక.

మార్పునకు సంకేతం

ఇప్పుడంటే ఎపిఎన్‌జిఒ హోంలు ఉన్నాయి. కానీ ఒకప్పుడు లేవు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉన్న ఎపిఎన్‌జిఒ హోం నిర్మాణానికి సంబంధిత ప్రణాళికలకూ, కలల సాకారానికి చౌదరి పురుషోత్తం నాయుడు కృషి చేశారు. మరోవైపు ప్రభుత్వంపై ఎపిఎన్‌జిఒ సంఘం మంచి అనుబంధాలు కలిగి ఉంది. నిన్నమొన్నటి ఎపిఎన్‌జిఒ సభలు కూడా ఇదే నిరూపించాయి. అంటే ప్రభుత్వాలు మారినా త వ ం ద్వై న నిబద్ధతతో ఎ ని చేసినా, తమ పని తీరుతోనే నెగ్గుకు వచ్చే సంస్థ, సంఘం ఎపిఎన్‌జిఒలది. అందుకు కారణం చౌదరి పురుషోత్తం నాయుడు లాంటి ముఖ్యమైన నాయకులే. కష్టం, కన్నీళ్లు అంటూ వచ్చే వారికి ఇవాళ ఆయనొక కేరాఫ్. వారి సమస్యలు తీర్చిపంపుతారు. రెండు దశాబ్దాలకు పైగా ఉద్యోగ సంఘ సారథిగా ఉంటూ, అన్ని వర్గాల మెప్పు పొందడం చిన్న విషయం కాదు. పెద్ద విజయం. పెను మార్పు కూడా !. అలాంటి నేపథ్యంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళం జిల్లానే కాదు, ఉత్తరాంధ్ర నుంచి తొలిసారి చౌదరి పురుషోత్తంనాయుడు ఎన్నికవడం ద్వారా చరిత్ర సృష్టించారు. ఎపి ఎన్‌జిఒ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వేళ చౌదరి పురుషోత్తం నాయుడుకు జిల్లా వ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

ఒక వైఫల్యం.. ఒక వేదన

సమైక్యాంధ్ర ఉద్యమం విఫలం కావడం బాధాకరం. ఉమ్మడి ఆస్తుల లెక్క ఎలా ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉద్యోగుల విభజన ప్రక్రియ పూర్తి కాలేదు. విభజన వల్ల ఉద్యోగులకే భారీ ఎత్తున నష్టం జరిగింది. నష్ట నివారణ చర్యలు ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలూ చేపట్టలేదు. విభజన హామీలపై ఇకపై కూడా సామాజిక బాధ్యతలో భాగంగా మాట్లాడుతున్నాం. ఉద్యోగులకు జరిగిన నష్టానికి సంబంధించి సామాజిక బాధ్యతగా కృషి చేస్తాం. ఈ ప్రాంతం అభివృద్ధి కోరుతూ విశాఖ రాజధాని వస్తే ఆహ్వానిస్తాం. ఉంటే మంచిది. సిఎం జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులని చెప్పారు. విశాఖ రాజధాని అవ్వడం వల్ల అభివృద్ధికి ఆస్కారం ఉంది. ఇక నాటి నుంచి నేటి వరకూ నేను వివిధ సంఘాలతో పనిచేశా. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో పనిచేసే అడ్వకేట్ జెఎసితో మంచి అనుబంధం ఉంది. ఎపిఎన్‌జిఒ సంఘానికి న్యాయపరమైన సలహాలు కావాలంటే 'మేం ఉన్నాం' అని ముందుకు వచ్చి, ముందు వరుసలో నిలిచే వ్యక్తులు వాళ్లు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

- చౌదరి పురుషోత్తం నాయుడు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఉత్తమ సేవలందించి
అందరు మన్ననలు పొంది
కుటుంబ శ్రేయస్సు కోసం
అహర్నిశలు శ్రమించి
నేడు ఉద్యోగ విరమణ
చేయుచున్న సందర్భంగా..
కామ్రేడ్
చౌదరి పురుషోత్తం నాయుడు గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారు-అరుణ గారు
GST ఆఫీసర్, O/o అసిస్టెంట్ కమిషనర్, కాశీబుగ్గ సర్కిల్
APNGGO అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అమరావతి
జి. రాజేంద్రప్రసాద్
MEO, ఆమదాలవలస, శ్రీకాకుళం

ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించి, అంకిత భావంతో పనిచేసి
అందరి మన్ననలు పొంది, నేడు పదవీ విరమణ చేయుచున్న
శ్రీ చౌదరి పురుషోత్తం నాయుడు గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ... వారి విశ్రాంతి జీవితం నిండు నూరేళ్లు
ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ...
ఇవియే మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారు-అరుణ గారు
GST ఆఫీసర్, O/o అసిస్టెంట్ కమిషనర్, కాశీబుగ్గ సర్కిల్
APNGGO అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అమరావతి
బెండి బాలాజిరావు
మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్,
విశాఖపట్నం

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ నిర్వహణను క్రమశిక్షణతో,
అంకితభావంతో నిర్వహించి,
అధికారుల, సహచరుల మన్ననలు పొంది
కుటుంబ శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమించి నేడు
ఉద్యోగ విరమణ చేయుచున్న
చౌదరి పురుషోత్తం నాయుడు గారికి
కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారు
GST ఆఫీసర్, O/o అసిస్టెంట్ కమిషనర్, కాశీబుగ్గ సర్కిల్
APNGGO అసోసియేషన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అమరావతి
శుభాకాంక్షలు
సీపాన వెంకటరావు
Assistant Commissioner of Labour (Rtd)
శ్రీకాకుళం

APNGGOs' అసోసియేషన్-శ్రీకాకుళం జిల్లా
వాణిజ్య పన్నుల శాఖలో గూడ్స్ & సర్వీసెస్ టాక్స్ అధికారిగా, ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్,
గజిటెడ్ అధికారుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు ఆంధ్రప్రదేశ్ జి.యస్.టి.
అధికారులు మరియు ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా
సుదీర్ఘకాలం జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఉద్యోగులకు విశేష సేవలందించి
తేది. 31-12-2024 న ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా మా ప్రియతమ నాయకులు
గౌ॥శ్రీ చౌదరి పురుషోత్తంనాయుడు గార్కి
హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారు
GST ఆఫీసర్, O/o అసిస్టెంట్ కమిషనర్, కాశీబుగ్గ సర్కిల్
APNGGO అసోసియేషన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అమరావతి